కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శుక్రవారం 29 నవంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 240, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


# నేడు ఢిల్లీకి సీఎం రేవంత్

**ఏఐసీసీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి హాజరు**



హైదరాబాద్ నవంబర్ 28 (నిఘా న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లనున్నారు. ఈ నెల 29న ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సమావేశానికి ఏఐసీసీ పెద్దలు, పార్టీ అగ్రనేతలు, కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులు, ముఖ్యనేతలు హాజరు కానున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సీడబ్ల్యూసీ సమావేశానికి హాజరు కానున్నారు. ఇందుకోసం ఆయన ఢిల్లీకి వెళ్తున్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి దామోదర రాజనర్సింహ ఈ సమావేశానికి హాజరవుతున్నారు.

## ప్రధాని నిర్ణయాన్ని గౌరవిస్తాం: షిండే



మహా ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్..!
శివసేనకు 12 మంత్రి పదవులు
అజిత్ పవార్ ఎన్సీపీకి 9 మంత్రి పదవులు ?

2


# చంద్రబాబు నన్ను సన్మానించాలి

**తక్కువ రేటుకు విద్యుత్ తీసుకొస్తే నన్ను సన్మానించాల్సింది పోయి ఇన్ని అభాండాలా: జగన్**

- కలెక్షన్ మెకానిజంతో ఏపీలో మాఫియా నడుస్తోంది
- అదాని నాకు లంచం ఆఫర్ చేసినట్టు ఎక్కడుంది
- అదానీతో భేటీకి, విద్యుత్ ఒప్పందాలకు సంబంధం లేదు
- ఎఫ్‌బీఐ ఛార్జిషీట్‌లో నా పేరు ఎక్కడా లేదు
- రాష్ట్రంలో అదానీకి చాలా ప్రాజెక్ట్‌లు ఉన్నాయి
- తప్పుడు ప్రచారం చేసిన వారికి లీగల్ నోటీసులు
- అమెరికాలో పెట్టిన కేసు గురించి నాకు తెలియదు
- అదానీ వ్యవహారంపై వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వివరణ



అమరావతి నవంబర్ 28 (నిఘా న్యూస్): ఆంధ్రా రాజకీయాల్ని కుదిపేస్తున్న అదానీ వ్యవహారంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తొలిసారి స్పందించారు. తాడేపల్లి నివాసంలో మీడియాతో మాట్లాడిన జగన్ చాలా అంశాలపై స్పష్టత ఇచ్చారు. ఎఫ్‌బీఐ ఛార్జిషీట్‌లో తన పేరు ఎక్కడా లేదని వివరించారు. తనకు లంచం ఆఫర్ చేసినట్టు ఎక్కడ్కెనా ఉందా అని ప్రశ్నించారు. వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదానీని చాలాసార్లు కలిశాను. రాష్ట్రంలో అదానీకి చాలా ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. అదానీతో భేటీకి, విద్యుత్ ఒప్పందాలకు ..మిగతా 2లో




## కేటీఆర్‌కు ఐఏఎస్.. ఐపీఎస్‌ల వార్నింగ్

**సిరిసిల్ల కలెక్టర్‌పై వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్**

హైదరాబాద్ నవంబర్ 28 నిఘా న్యూస్): ఐఏఎస్ అధికారి అన్న గౌరవం లేదు. గౌరవ ప్రథమైన ఉద్యోగంలో విధులు నిర్వహిస్తున్నా డన్న మర్యాద లేదు.. ఏదో విషయంలో తనకు నచ్చలేదని ఏకంగా.. ఆయనను సన్నాసి అంటూ రెచ్చిపోయాడు.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఆ వ్యాఖ్యలపై తెలంగాణ ఐపీఎస్‌ల సంఘం తీవ్రంగా ఖండించింది. అలాంటి మాటలు ఆమోదయోగ్యం కాదని అధికారుల గౌరవానికి భంగం కలిగించే మాటలు వాడడం తప్పని ఓ ప్రకటనలో తెలిపింది. సిరిసిల్ల జిల్లా కలెక్టర్ పై స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అవమానకర, ఆధారరహిత ఆరోపణలు చేశారని తెలంగాణ ఐఏఎస్ ల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ వ్యాఖ్యల్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటించింది. సివిల్ సర్వీస్ అధికారిపై చేసిన విమర్శలు.. ఆ అధికారి నిష్పక్షపాత వైఖరి, విశ్వసనీయతను ప్రశ్నించేలా ఉన్నాయని.. అలాంటి వ్యాఖ్యలు ఆమోదయోగ్యం కాదని తెలిపింది. కేటీఆర్ వ్యాఖ్యలు పాలనా విధానాలు, రాజ్యాంగ నిబద్ధత ఆధారంగా సివిల్ సర్వెంట్స్ నిర్వర్తించే బాధ్యతలను ప్రశ్నిస్తున్నాయని.. అలాంటి మాటల్ని తమ సంఘం ఖండిస్తోందని తెలిపింది. ప్రజాసేవలో బాధ్యతాయుతమైన అధికారిగా.. తన విధులను నిష్పక్షపాతంగా, న్యాయబద్ధంగా, ఎటువంటి భయాందోళనలు లేకుండా నిర్వహించాల్సి ..మిగతా 2లో



## బీజేపీ దర్శకత్వంలోనే రేవంత్ పాలన

**అరాచకాలపై బీజేపీ నోరు విప్పడం లేదు: కేటీఆర్**

హైదరాబాద్ నవంబర్ 28 (నిఘా న్యూస్): రాజకీయ లబ్ధి కోసం కమలం, కాంగ్రెస్ నేతలు కలిసికట్టుగా పనిచేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎన్ని అరాచకాలు జరిగినా ఒక్కరూ నోరు మెదపరని విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ చేతిలో కమలం జాగ్రత్తగా ఉందంటూ ఎద్దేవా చేశారు. చీకటి రాజకీయ ప్రయోజనాల కోసం 'చేతి' కలుపుతూ చోటేభాయ్ కోసం కలిసి పని చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా బీజేపీ ఎదగాలని, అంతా కలసికట్టుగా పనిచేయాలని ప్రధాని మోదీ ఆ పార్టీ ఎంపీలకు సూచించిన విషయం తెలిసిందే. ప్రధాని వ్యాఖ్యలపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. 'కలిసికట్టుగానే పని చేస్తున్నారు మీ కమలంనేతలు. కాంగ్రెస్ నేతలతో కలిసిపోయి మరీ పని చేస్తున్నారు. చోటేభాయ్ కు వ్యూహకర్తగా కాంగ్రెస్ కట్టర్ కార్యకర్తలుగా విశ్రమించకుండా పని చేస్తున్నారు. చీకటి రాజకీయ ప్రయోజనాల కోసం 'చేతి' కలుపుతూ చోటే భాయ్ కోసం కలిసి పని చేస్తున్నారు. ఎన్ని అరాచకాలు జరిగినా ఒక్కరూ నోరుమెదపరు. రేవంత్ మీద ఈగ వాలకుండా కాపాడుకుంటారు. హైడ్రా మంచిదంటారు, మూసి కావాలంటారు, ఏమన్నా అంటే నిద్ర నటిస్తారు. పిల్లలు చనిపోయినా, రైతు గుండె పగిలినా, గిరిజనులను చెరపట్టినా చప్పట్లు కొడతారు. తెలంగాణలో వారి చేతిలోనే కమలం ఉంది. జాగ్రత్తగా.. భద్రంగా అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# ఫుడ్ పాయిజన్‌పై చర్యలు తప్పవు

**విద్యార్థుల ఆహారంపై నిఘా కోసం ప్రత్యేక కమిటీ**

**తరచూ స్కూళ్లు, హాస్టళ్లను తనిఖీ చేయాలి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



హైదరాబాద్ నవంబర్ 28 నిఘా న్యూస్): విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అంచించాలని సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తరచూ స్కూళ్లు, గురుకులాలను తనిఖీ చేయాలన్నారు. వసతి గృహాల్లో ఆహార కల్తీకి బాధ్యులైనవారి వేటు వేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల స్కూళ్లలో ఉన్న విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలక్ష్యానికి తావు ఇవ్వవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసుకుంటున్న ఘటనలపై ముఖ్యమంత్రి పలుమార్లు సమీక్షించారు. కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని.. అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం ఆదేశించారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటుచేసుకుంటుండంపై ..మిగతా 2లో

## దివ్యాంగులకు త్వరలో ఆరు వేల పెన్షన్

**బ్యాక్‌లాగ్ ఉద్యోగాలనూ భార్తీచేస్తాం: మంత్రి సీతక్క**

హైదరాబాద్ నవంబర్ 28 (నిఘా న్యూస్): మంత్రి సీతక్క తాజాగా పెన్షన్‌కి సంబంధించి కీలక ప్రకటన చేశారు. దివ్యాంగుల పింఛన్‌ని త్వరలోనే రూ.ఆరు వేలకు పెంచుతామని అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన దివ్యాంగుల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను మంత్రి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పింఛన్ పెంపుపై ఆమె మాట్లాడారు. అలాగే దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలనూ నింపుతామని అన్నారు. మిగతా వారికి పెంపు, పెన్షన్ పెంపు అనేది ఒక్క దివ్యాంగులకు మాత్రమే ఉండదు. పెంచితే అన్ని రకాల పింఛను దారులకూ పెంపు ఉంటుంది. ఆ రకంగా చూస్తే వృద్ధులు, బీడీ కార్మికులు ఇలా అందరికీ పెంపు వర్తిస్తుంది. అందువల్ల పెన్షన్ పెంపు ..మిగతా 2లో



2

## కేటీఆర్ దిలావర్‌పూర్‌లో తేల్చుకుందాం రా

**ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు ఎవరిచ్చారు**

కంపెనీకి అనుమతులిచ్చే నాటికి డైరెక్టర్‌గా తలసాని సాయి

కేటీఆర్‌కు సవాల్ విసిరిన సీతక్క

## సర్వేలో రేవంత్ వివరాల నమోదు



హైదరాబాద్ నవంబర్ 28 (నిఘా న్యూస్): సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి వివరాలు నమోదు చేయించుకున్నారు. ఎన్యుమరేటర్‌లు, అధికారులు ఆయన ..మిగతా 2లో




## ఈనెల 30న రైతు రుణమాఫీ జమ

**మహబూబ్‌నగర్‌లో జరగనున్న రైతుపండగలో అందజేత**

**వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి**

2

## ఎమ్మెల్యేలు పార్టీ మారడంపై... ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేం



తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు
కేఏ పాల్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

2



2

## ఈనెల 30 నుంచి బీఆర్ఎస్ గురుకుల బాట

## పదవ తరగతిలో ఇకపై 100 మార్కులకు ఎగ్జామ్స్

**ఇంటర్నల్ మార్కుల విధానం పూర్తిగా రద్దు**



హైదరాబాద్ నవంబర్ 28 (నిఘా న్యూస్): రాష్ట్రంలోని పదో తరగతి మార్కుల విధానంలో మార్పులు జరిగాయి. ఇకపై పదో తరగతి పరీక్షలను 100 మార్కులకే నిర్వహించనున్నారు. ప్రస్తుతం పదో తరగతిలో 20 ఇంటర్నల్ మార్కులు, 80 మార్కులకు ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈసారి ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసింది. ఇకపై 100 మార్కులకు ఫైనల్ పరీక్షలు జరగనున్నాయి. 2024-25 విద్యా సంవత్సరం నుంచి ఈ నూతన విధానం అమల్లోకి వస్తుందని విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.

# చంద్రబాబు నన్ను సన్మానించాలి



మొదటి పేజీ తరువాయి...

సంబంధం లేదు. తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై పరువు నష్టం దావా వేస్తా. నా పరువు ప్రతిష్ఠలు దెబ్బతీసేలావ్యవహరిస్తున్నారు. తప్పుడు ప్రచారం చేసిన వారికి లీగల్ నోటీసులు ఇస్తాం. పరువు నష్టం దావాలు వేయబోతున్నాం. అమెరికాలో పెట్టిన కేసు గురించి నాకు తెలియదు. బైడెన్ పేరు ఉంటే ఆయనను అడుగుతారా అని జగన్ ప్రశ్నించారు. 'తక్కువ రేటుకు విద్యుత్ తీసుకొస్తే నన్ను పొగాల్సింది పోయి,నన్ను సన్మానించాల్సింది పోయి ఇవన్నీ అభాండాలు వేస్తున్నారు. 2.49 రూపాయలకు నేను కరెంట్ తీసుకొచ్చా. ధర్మం, న్యాయం ఉండాలి కదా మంచి చేసినోడి మీద రాళ్లు వేయడం ఏంటీ. ప్రభుత్వ ఖజానాకి భారం తగ్గించడం కూడా సంపద సృష్టే కదా. ఏమంటావ్ నారా చంద్రబాబు నాయుడు' అని జగన్ ప్రశ్నించారు. 'రాష్ట్రం తిరోగమనం వైపు పయనిస్తోంది. రెడ్‌బుక్ పాలనతో రాజ్యాంగానికి తూట్లు పొడిచారు. రాష్ట్రంలో లిక్కర్, ఇసుక స్కామ్‌లతో పాటు పేకాట క్లబ్బులే కనిపిస్తున్నాయి. కలెక్షన్ మెకానిజంతో మాఫియ నడుస్తోంది. ఆరోగ్యశ్రీలో రూ.2 వేల కోట్ల బకాయిలు ఉన్నాయి. విద్యాదీవెన లేక డ్రాపౌట్లు పెరుగుతున్నాయి.' అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. వాలంటీర్లకి రెట్టింపు వేతనం ఇస్తానని హామీలిచ్చిన చంద్రబాబు, గెలిచాక ఉన్న ఉద్యోగాలకే ఎసరుపెట్టేశారు. గ్రామాల్లోనే వందలాది సేవలు అందిస్తూ గ్రామ స్వరాజ్యం సాధించాం. ప్రజలకి వ్యయ ప్రయాసలు లేకుండా గుమ్మం ముందుకే ప్రభుత్వాన్ని తీసుకొచ్చాం. ఐదేళ్లు అభివృద్ధి దిశగా అడుగులు వేసిన రాష్ట్రం, ఆరు నెలలుగా తిరోగమనం దిశగా వెళ్తోందని జగన్ విమర్శించారు. 'గడప వద్దకే మెరుగైన వైద్యాన్ని తీసుకొచ్చి, ఆరోగ్యాంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేశాం. డేట్ చెప్పి మరీ పథకాలు అందించాం. ఏ ఒక్కర్నీ విస్మరించకుండా నిష్పక్షపాతంగా అందించాం. ఐదేళ్లు ఆరోగ్యశ్రీతో పేదోళ్ల ఆరోగ్యానికి భద్రతతో పాటు భరోసాగా నిలిచాం. సాధ్యమేనా అని ఎగతాళి చేసిన వాళ్లు ముక్కున వేలేసుకునేలా చేశాం. కార్పొరేట్ స్కూళ్లకి సర్కారు బడి పోటీని ఇవ్వగలదా అనే పరిస్థితులను నుంచి కార్పొరేట్ స్కూళ్లు అసూయపడేలా ఐదేళ్లలో సర్కారు బడుల్ని తీర్చిదిద్దాం అని జగన్ వ్యాఖ్యానించారు.

## సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్నిప్రమాదం



**బయటకు పరుగులు తీసిన కార్మికులు**

**సంగారెడ్డి, నవంబర్ 28 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. జిల్లాలోని జిన్నారం మండలం కాజీపల్లి పారిశ్రామికవాడలోని అరోరా లైఫ్‌సైన్స్ పరిశ్రమలో గురువారం ఉదయం మంటలు చెలరేగాయి. ఎంబీ–2 బ్లాక్‌లోని రియాక్టర్లలో సాల్వెంట్ మిక్సింగ్ జరుగుతుండగా మంటలు ఎగసిపడ్డాయి. దీంతో కార్మికులు భయంతో బయటకు పరుగులు పెట్టారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అందుపులోకి తీసుకొచ్చారు. రియాక్టర్ పేలుడుతో ఇండస్ట్రియల్ పార్కు ఒక్కసారిగా ఉలిక్కిపడిరది. హైదరాబాద్ జీడిమెట్ల ఎస్ఎస్‌వీ ఫ్యాబ్ ఇండస్ట్రీస్ పాలిథిన్ సంచుల తయారీ కంపెనీలో మంగళవారం భారీ ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. పరిశ్రమలో చెలరేగిన మంటలను అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి అర్ధరాత్రి వరకు అదుపులోకి తీసుకువచ్చారు. కంపెనీలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో మంటలు చెలరేగాయి. భవనంలోని మూడో అంతస్తులో మంటలు చేరగా.. క్రమంగా ఒకటో అంతస్తు వరకు మంటలు అంటుకున్నాయి. ఆ తర్వాత భవనం మొత్తం మంటలు చెలరేగాయి. మంటల సమయంలో ఫ్యాక్టరీలోని కెమికల్ డ్రమ్ములు పెద్ద ఎత్తున నిల్వ ఉన్నట్లు సమాచారం. ఈ సమయంలో ఆ డమ్ములన్నీ పేలడంతో మంటలు మరింత చెలరేగాయి. ఫలితంగా మంటలను ఆర్పివేయడం అగ్నిమాపక సిబ్బందికి ఇబ్బందికరంగా మారింది. భారీగా చెలరేగిన మంటలతో ఆ ప్రాంతమంతా భారీగా పొగ కమ్మేసింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు సంఘటనా స్థలానికి నగరంలోని పలుచోట్ల నుంచి ఏడు ఫైరింజన్లను తరలించారు. అలాగే, వాటర్ బోర్డుతో పాటు ప్రైవేటు ట్యాంకర్లతో నీటిని తరలించారు. ఒక దశలో మంటలు వంద మీటర్ల ఎత్తు వరకు ఎగిసిపడ్డాయి. దాంతో పాటు 200 మీటర్ల వరకు వేడిసెగలు వచ్చాయి. రసాయన డ్రమ్ముల పేలుడుతో మంటలు భారీగా ఎగిసిపడగా.. మంటలను అదుపులోకి తేవడం అగ్నిమాపక సిబ్బందికి ఇబ్బందికరంగా మారింది. మంటల ధాటికి భవనం గోడలు బీటలు వారి కూలిపోయింది. ప్రమాదంలో దాదాపు రూ.100కోట్లకుపైగా నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా. ప్రమాదం జరిగిన సమయంలో కంపెనీలు వంద మందికిపైగా కార్మికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం నేపథ్యంలో కార్మికులంతా బయటకు వెళ్లిపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయ్యింది.

## కేటీఆర్‌కు ఐఏఎస్.. ఐపీఎస్‌ల వార్నింగ్

మొదటి పేజీ తరువాయి...

ఉంటుందన్న ఐఏఎస్ ల సంఘం.. కేటీఆర్ చేసిన నిరాధార ఆరోపణలు ప్రజాస్వామ్య వ్యవస్థలపై చెడు ప్రభావాన్ని చూపిస్తాయని ఆందోళన వ్యక్తం చేసింది. సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చేసిన విమర్శల్ని తప్పుబట్టిన ఐఏఎస్ అధికారుల సంఘం.. కలెక్టర్ కు తమ పూర్తి మద్ధతు ఉంటుందని ప్రకటించింది. సివిల్ సర్వీసు అధికారుల గౌరవం, స్వతంత్రత, నిష్పక్షపాతాని కాపాడటానికి తాము అండగా నిలబడతామని స్పష్టం చేస్తోంది. కలెక్టర్ విధులను రాజకీయంగా వక్రీకరించే ప్రయత్నాలు, విధి నిర్వహణ సామర్థ్యాన్ని దెబ్బ తీయడంతో పాటు, పాలన పట్ల ప్రజల నమ్మకాన్ని కోల్పోయేలా చేస్తాయని.. కాబట్టి.. అనవసర విషయాల్లోకి బాధ్యతాయుత విధులు నిర్వహిస్తున్న అధికారుల్ని లాగొద్దని సూచించింది. ఇకపై అధికారులపై ఇలాంటి ఆరోపణలు, మాటలు నిలిపివేయాలని, వ్యవస్థల గౌరవాన్ని, రాజ్యాంగం ద్వారా కల్పించిన న్యాయబద్ధతను గౌరవించే విధంగా వ్యవహరించాలని తెలంగాణ ఐఏఎస్ అధికారుల సంఘం పిలుపునిచ్చింది. ఇటీవల తన సొంత నియోజకవర్గమైన సిరిసిల్లలో కేటీఆర్ పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అందులో.. పార్టీ కార్యకర్తల్ని, నాయకుల్ని ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని ఆరోపించారు. ఈ సందర్భంగానే.. జిల్లా కలెక్టర్ గా కాంగ్రెస్ కార్యకర్తను తీసుకువచ్చిన కూర్చోబెట్టారు అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఏకంగా కలెక్టర్ ని పట్టుకుని.. ఇలాంటి సన్నాసులకు భయపడే పనే లేదంటూ మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో అతి చేస్తున్న పోలీసులు, అధికారులు అందరికి తాము తిరిగి అధికారం చేపట్టిన తర్వాత బదులిస్తామని, అప్పటి వరకు ఎవరు ఏం చేసినా చూస్తూ ఉంటామంటూ హెచ్చరికలు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ఇంటర్ నెట్ లో వైరల్ కాగా కేటీఆర్ వాడిన భాషపై అనేక అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. గౌరవప్రదమైన ఐఏఎస్ హోదాలోని వ్యక్తిని అలా అనడం సరైంది కాదంటూ.. కామెంట్లు చేస్తున్నారు. ఈ తరుణంలోనే సంబంధిత కలెక్టర్ కు రాష్ట్ర ఐఏఎస్ సంఘం అండగా నిలిచింది.

## దివ్యాంగులకు త్వరలో ఆరు వేల పెన్షన్

మొదటి పేజీ తరువాయి...

అనేది ఇప్పుడు కీలక అంశంగా మారింది. పెంపు ఎప్పుడో మంత్రి క్లారిటీ ఇవ్వలేదు. అతి త్వరలో అన్నారు. అది ఎప్పుడో మాత్రం చెప్పలేదు. డిసెంబర్‌లో పెంపు ఉండే అవకాశాలు లేవు. ఎందుకంటే మిగిలిన రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకాలకు ఇచ్చేందుకే డబ్బు లేదు. అలాంటప్పుడు పెన్షన్ పెంపు డిసెంబర్‌లో ఉండటం కష్టమే. మరి జనవరి నుంచి ఇస్తారా అనేది చూడాలి. డిసెంబర్ ఏడు నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతుంది. అందువల్ల జనవరి నుంచి పెన్షన్ పెంచితే, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నట్లు అవుతుంది. పెంచకపోతే మాత్రం పెన్షన్ దారులను మోసం చేసినట్లే అవుతుంది. అందుకే.. పెంపు ఎప్పుడా అని వారు ఎదురుచూస్తున్నారు. ఏపీలో కూటమి పార్టీలు ఎన్నికల్లో మాట ఇచ్చినట్లుగానే పెన్షన్లను పెంచాయి. కూటమి ప్రభుత్వం జూన్‌లో అధికారంలోకి వచ్చినా, పెన్షన్లను మాత్రం ఏప్రిల్ నుంచే పెంచింది. దాంతో ఏపీలో పెన్షనర్లు ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణలో మాత్రం పెన్షన్లను పెంచక పోవడంతో వారంతా పెంపు ఎప్పుడా అని ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా పెంచితే, వారు కూడా హర్షం వ్యక్తం చేస్తారు.

## ప్రధాని నిర్ణయాన్ని గౌరవిస్తాం: షిండే

**మహా ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్..!**

**శివసేనకు 12 మంత్రి పదవులు**

**అజిత్ పవార్ ఎన్సీపీకి 9మంత్రి పదవులు ?**



**ముంబై, నవంబర్ 28 (నిఘా న్యూస్):** మహారాష్ట్ర ముఖ్యమంత్రి పీఠంపై స్పష్టత వచ్చినట్లు తెలిసింది. బీజేపీ నాయకుడు దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైనట్లు సమాచారం. ఇప్పటికే బీజేపీ అధిష్ఠానం ఈ మేరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేతో పాటు ఎన్డీఏ పక్షాలకు స్పష్టతనిచ్చినట్టు తెలుస్తున్నది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిరచాయి. ఇక ముఖ్యమంత్రితో పాటు సగానికిపైగా మంత్రి పదవులను బీజేపీ తన వద్దే ఉంచుకోనున్నట్లు తెలిసింది. మహారాష్ట్రలో సీఎంతో సహా అత్యధికంగా 43 మంది మంత్రులను నియమించుకునే వీలుంటుంది. ఇందులో షిండే నేతృత్వంలోని శివసేనకు 12, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 9 మంత్రి పదవులు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇందులో షిండే వర్గానికి మూడు కీలక మంత్రిత్వ శాఖలు దక్కే అవకాశం ఉన్నట్లు తెలిసింది. పట్టణాభివృద్ధి, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్, జలవనరులు లభించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. కాగా, ఈ విషయంలో బుధవారం శివసేన నేత ఏక్ నాథ్ షిండే కొంత స్పష్టతనిచ్చారు. మహాయుతి కూటమి నుంచి ఎవరిని సీఎంగా ఎంపిక చేయాలనే నిర్ణయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ కి కూటమి నేతలు అప్పగించారు. ప్రధాని మోదీ నిర్ణయమే ఫైనల్ అని, ఆ నిర్ణయాన్ని తామంతా అంగీకరిస్తామని ఏక్ నాథ్ షిండే చెప్పారు. ముంబైలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏక్ నాథ్ షిండే మాట్లాడుతూ ప్రధాని మోదీ తమ కుటుంబ పెద్ద అని అన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీ నాయకత్వం తనను అడ్డంకిగా భావించరాదని ఆయన అన్నారు. తన వల్ల మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుకు ఏదైనా సమస్య వస్తుందని ఎలాంటి సందేహం పెట్టుకోవద్దని, మీరు ఏ నిర్ణయం తీసుకున్నా ఆ నిర్ణయం తనకు ఆమోదయోగ్యమేనని ప్రధానికి చెప్పానని షిండే వెల్లడిరచారు. "నన్ను అడ్డంకిగా చూడొద్దని ప్రధాని మోదీకి, అమిత్ షాకు చెప్పాను. వారు ఏ నిర్ణయం తీసుకున్నా నేను కట్టుబడి ఉంటాను" అని చెప్పారు. మహారాష్ట్ర సీఎం పదవికి సంబంధించి బీజేపీ నాయకత్వం ఏ నిర్ణయం తీసుకున్నా తమ పార్టీ మద్దతు ఇస్తుందని షిండే చెప్పారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిర్ణయానికి తను, శివసేన కట్టుబడి ఉంటుందని ఆయన చెప్పారు. తాను సామాన్యుడిగానే పని చేశానని, తనను తాను ఎప్పుడూ ముఖ్యమంత్రిగా భావించలేదని షిండే అన్నారు. తాను నిరుపేద కుటుంబం నుంచి వచ్చానని, రాష్ట్ర ప్రజల బాధలు, కష్టాలను అర్థం చేసుకోగలనని, వారి కష్టాలు తీర్చడమే తన లక్ష్యమని చెప్పారు. ఒక సీఎంగా శివసేన వ్యవస్థాపకుడు బాల్ థాకరే, ప్రధాని మోదీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించానని చెప్పారు. "గత రెండున్నరేళ్లలో నేను చేసిన పనులతో చాలా సంతృప్తిగా ఉన్నాను. నేను కలత చెందే రకం కాదు. ప్రజల కోసం పోరాడే వ్యక్తి అని ఆయన అన్నారు. ప్రధాని మోదీ , అమిత్ షాలతో మహాకూటమి మిత్రపక్షాల సమావేశం కూడా జరగనుంది. కాగా, సీఎం పదవిపై ఏక్ నాథ్ షిండే వైఖరికి మహారాష్ట్ర బీజేపీ చీఫ్ చంద్రశేఖర్ బవాన్ కులే కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఎప్పుడూ కేంద్ర నాయకత్వాన్ని గౌరవించారు. బీజేపీ కేంద్ర నాయకత్వం ఇచ్చిన ప్రతి సూచనను ఆయన పాటించారు. ఆయన నిజమైన మహాకూటమి నాయకుడిగా వ్యవహరించారు. అందుకు ఆయనకు ధన్యవాదాలు, అభినందనలు అన్నారు.

## ఈనెల 30 నుంచి బీఆర్ఎస్ గురుకుల బాట



**హైదరాబాద్ నవంబర్ 28 (నిఘా న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమానికి సిద్ధమైంది. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు ఈ కార్యక్రమం ఉంటుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఓ ప్రకటనలో తెలిపారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ సర్కార్ సంక్షోభంలోకి నెట్టిందని విమర్శించారు. బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం పట్టనుంది. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వివరాలను వెల్లడిరచారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం ఉంటుందని ప్రకటించారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను పరిశీలించనున్నారు. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నేతలు ఇందులో పాల్గొంటారని కేటీఆర్ చెప్పారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ సర్కార్ సంక్షోభంలోకి నెట్టిందని కేటీఆర్ విమర్శించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మరణించారని ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరిగాయని తెలిపారు. పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను పొట్టన బెట్టుకుంటోందని ఆరోపించారు. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేరని ముఖ్యమంత్రికి ఢల్లీకి తిరిగేందుకే సమయం సరిపోతలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. విద్యార్థులు చనిపోతున్నా ఒక్క సమీక్ష కూడా నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదని కామెంట్స్ చేశారు. గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరపున అధ్యయన కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల బాట కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కమిటీ నివేదికను పార్టీకి సమర్పిస్తుందని వివరించారు. ఈ నివేదికలోని అంశాలను శాసనసభ వేదికగా లేవనెత్తనున్నట్లు ప్రకటించారు.

## కేటీఆర్ దిలావర్‌పూర్‌లో తేల్చుకుందాం రా

**హైదరాబాద్ నవంబర్ 28 (నిఘా న్యూస్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్ విసిరారు. నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్‌కు రావాలని, ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు ఎవరిచ్చారో అక్కడే తేల్చుకుందామన్నారు. అన్ని అనుమతులు ఇచ్చింది కేసీఆర్, కేటీఆరేనని ఆరోపించారు. కేటీఆర్ ఎక్కడెక్కడో తిరగడం వృథా అని, ఆందోళన జరుగుతున్న ప్రాంతానికే వెళ్దామన్నారు. ఎవరు అనుమతులు ఇచ్చారో అక్కడే తేల్చుదామన్నారు.సచివాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఇథనాల్ కంపెనీకి గత ప్రభుత్వం అనుమతులిచ్చే నాటికి కంపెనీ డైరెక్టర్‌గా తలసాని శ్రీనివాస్ యాదవ్ తనయుడు తలసాని సాయి ఉన్నట్లు తెలిపారు. ఇథనాల్ కంపెనీ మరో డైరెక్టర్‌గా పుట్టా సుధాకర్ తనయుడు ఉన్నట్లు చెప్పారు. పుట్టా సుధాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ వియ్యంకులని గుర్తు చేశారు. గతంలో గ్రామసభను నిర్వహించకుండానే ఇథనాల్ కంపెనీకి అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. దిలావర్‌పూర్‌కు వచ్చేందుకు కేటీఆర్ సిద్ధమా కాదా చెప్పాలన్నారు. హాస్టళ్లలో వరుసగా జరుగుతున్న సంఘటనల వెనుక కుట్ర ఉందని భావిస్తున్నట్లు చెప్పారు. కుట్రలపై విచారణ జరిపి కుట్రదారులను బయటపెడతామని హెచ్చరించారు. కుట్రలకు పాల్పడే అధికారులపై క్రిమినల్ చర్యలు



పెడతామన్నారు. అవసరమైతే అధికారులను సర్వీసుల నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు. అన్ని విషయాలను ఆధారాలతో బయటపెడతామన్నారు. హాస్టళ్లలోని ఘటనల వెనుక తమకు అనుమానాలు ఉన్నాయని తెలిపారు.

## ఫుడ్ పాయిజన్‌పై చర్యలు తప్పవు

మొదటి పేజీ తరువాయి...

సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాసీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

## ఈనెల 30న రైతు రుణమాఫీ జమ

**హైదరాబాద్ నవంబర్ 28 (నిఘా న్యూస్):** రుణమాఫీ కాని వారిని డబ్బులు జమ చేయటంపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రకటన చేశారు. బుధవారం షాద్ నగర్ లో మాట్లాడిన ఆయన పలు కారణాలతో రుణమాఫీ జరగని మూడు లక్షల మందికి పైగా రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తామని పేర్కొన్నారు. నవంబర్ 30వ తేదీన మహబూబ్ నగర్ లో జరగనున్న రైతుపండగ సందర్భంగా డబ్బులు జమ చేస్తామని ప్రకటన చేశారు.రుణమాఫీకి రూ.18 వేల కోట్లు ఖర్చు చేశామని మిగతా రైతులకు కూడా అందజేస్తామని తెలిపారు. కుటుంబ నిర్ధారణ ప్రక్రియకు సమయం తీసుకోవటంతో పలువురు రైతులకు మాఫీ కాలేదని చెప్పారు. వ్యవసాయ శాఖాధికారులు గత మూడు నెలలుగా రైతుల వివరాలు సేకరించారని తప్పులను సరిచేశారని వివరించారు.వీరందరికీ ఈనెల 30వ తేదీన డబ్బులు వేస్తామని స్పష్టం చేశారు. కాగా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ స్కీమ్ ను పట్టాలెక్కించిన సంగతి తెలిసిందే. అయితే కొన్ని సాంకేతిక కారణాలతో అధిక సంఖ్యలో రైతులకు రుణమాఫీ కాలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వారి వివరాలను సేకరించింది. కుటుంబ నిర్ధారణ చేసేందుకు మూడు నెలలపాటు సమయం తీసుకుంది. ఈ ప్రక్రియ పూర్తి కావటంతో రుణమాఫీ కాని వారికి స్కీమ్ ను వర్తింపజేయనుంది.

## ఎమ్మెల్యేలు పార్టీ మారడంపై... ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేం

**తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు**

**కేఏ పాల్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు**



**హైదరాబాద్ నవంబర్ 28 (నిఘా న్యూస్):** పార్టీలు మారిన ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకుండా ఆదేశించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ దాఖలు చేసిన పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అసెంబ్లీ నిర్ణయాల్లో జోక్యం చేసుకోకుండా, తీర్మానాల్లో ఓటు వేయకుండా ఆదేశించాలని తన పిటిషన్ లో పాల్ కోరారు. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలు పార్టీలు మారితే ప్రజల్లో నమ్మకం పోతుందని చెప్పారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకపోతే పార్టీలు మారడం సహజమైపోతుందని తెలిపారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు పిటిషన్ ను కొట్టివేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం ప్రస్తుతం అసెంబ్లీ స్పీకర్ పరిధిలో ఉందని హైకోర్టు తెలిపింది. ఈ అంశంపై తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఇటీవల వెలువరించిన తీర్పులో పేర్కొన్నామని చెప్పింది. స్పీకర్ నిర్ణయం తీసుకోకముందే సదరు ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకుండా ఆదేశించలేమని స్పష్టం చేసింది.

## సర్వేలో రేవంత్ వివరాల నమోదు

మొదటి పేజీ తరువాయి...

వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వే పురోగతిపై సీఎం అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి స్పందన ఎలా ఉందని ఆరా తీశారు. హైదరాబాద్ పరిధిలో వీవీఐపీలు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వివరాలు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులు ఖచ్చితంగా సర్వేలో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. వీలైనంత త్వరగా కుల సర్వే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# కడప పై కక్ష్య గట్టిన చంద్రబాబు

- కడప ఉక్కుకు ఒక్క రూపాయి అయినా కేటాయించలేదు
- వెలిగొండ, వామి కొండ, సర్వరాయసాగర్ ప్రాజెక్టులకు విడుదల చేయాలి
- బిజెపి హిందుత్వానికి ప్రత్యామ్నాయం లౌకికవాదం సామ్యవాదం
- ఇజ్రాయిల్ జియోనిజం, బిజెపి హిందుత్వ ఆలోచన ఒకటే
- సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్




**కడప, నవంబర్ 28 (నిఘా న్యూస్):** పోరుమామిళ్ల పట్టణం అంబేద్కర్ భవనం నందు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), సిపిఎం పోరుమామిళ్ల మండల కమిటీ 2వ మహాసభ కామ్రేడ్స్ గౌసియా బేగం, సుందరయ్య అధ్యక్షతన ప్రారంభమైంది. ఈ మహాసభలను సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ ప్రారంభించి మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి మైనార్టీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్ లపై ఆధారపడి పనిచేస్తుందని గుర్తు చేశారు. బిజెపి హిందుత్వంకు ప్రత్యామ్నాయం లౌకికవాదం, సామ్యవాదమే అని వారు తెలిపారు. ఇజ్రాయిల్ జియోనిజం, బిజెపి హిందుత్వ ఆలోచన ఒకటేనన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి 235 ఎమ్మెల్యే సీట్లతో సంపూర్ణ మెజార్టీ టిడిపికి ప్రజలు ఇచ్చినా, జనసేన, బిజెపి లతో కలిపి ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం వందరోజుల పరిపాలన పూర్తయినప్పటికీ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా ఉచితంగా గ్రాంట్ రూపంలో ఇవ్వలేదన్నారు. అప్పులు ఇప్పిస్తాం, వడ్డీలు కట్టుకోమని చెప్తున్నారని, ఇది రాష్ట్ర విభజన చట్టం, పార్లమెంట్ ఆమోదం, రాష్ట్రపతి ఆమోదించిన చట్టాలకు, ఇచ్చిన రాతపూర్వకమైన హక్కులను కాలరాయటమేనన్నారు. అయినప్పటికీ టిడిపి, జనసేన బిజెపిని నిందించడం గాని, విమర్శించడం గాని లేదన్నారు. కడప నియోజకవర్గంలోని పోరుమామిళ్ల ప్రాంతం కాశీనాయన, కలసపాడు మండలాలకు సాగునీరు అందించే వెలుగొండ రిజర్వాయర్ పూర్తిగా నిర్మించడానికి 800 కోట్ల రూపాయలు అవసరం ఉందని, వామి కొండ, సర్వరాయ సాగర్ బిగించడం పూర్తి నిర్మాణానికి, పంటకాలకు అభివృద్ధికి నిధులు వేయి కోట్ల అవసరం ఉందన్నారు. 2024-25 రాష్ట్ర బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఎద్దేవా చేశారు. కడప జిల్లాలోని 36 మండలాలలో, ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించకుండా జిల్లా రైతాంగాన్ని నష్టపరిచారు. కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడారుకు గతంలో వచ్చిన ఎం.ఎస్.సీ.ఎం. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను అమరావతికి తరలించకపోయారు. పులివెందుల మెడికల్ కాలేజీకి శాంక్షన్ అయినా 50 ఎం.బి.బి.ఎస్. సీట్లను రద్దు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కింది అన్నారు. కడప ఉక్కు ఫ్యాక్టరీకి గతంలో చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారని, తన ప్రభుత్వం రాగానే నిర్మిస్తానని ఎన్నికల ముందు నమ్మబలికారని, ఈ బడ్జెట్లో కడప ఉక్కుకు ఒక్క రూపాయి కూడా ఒక రూపాయి కూడా కేటాయించలేదని ఎద్దేవా చేశారు. మాజీ సీఎం జగన్ జిల్లా కడప జిల్లా అయినందున కడప జిల్లా పట్ల చంద్రబాబు నాయుడు వివక్షత చూపుతున్నట్లుగా జిల్లా ప్రజలు భావిస్తున్నారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈ బి.మనోహర్, ఏ.రామ్మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి పాల్గొన్నారు.

## కష్టపడే కార్యకర్తలకు కాంగ్రెస్ లో గుర్తింపు



**సైదాబాద్, నవంబర్ 28 (నిఘా న్యూస్):** పార్టీ పటిష్టత కోసం కష్టపడే కార్యకర్తలకు కాంగ్రెస్ లో తగిన గుర్తింపు లభిస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితుడైన కోట్ల శ్రీనివాస్ ను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తిరుమల హిల్స్ లోని ఆయన నివాసంలో కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా మార్కెట్ కమిటీలు పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.

## హల్దీ చెక్ డ్యామ్ లో గుర్తు తెలియని శవం



**తూప్రాన్, నవంబర్ 28 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండల పరిధిలోని ఆబోతుపల్లి హల్దీ చెక్ డ్యాంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం. అందిన సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలికి చేరుకొని శవాన్ని పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగింది. ఈ వ్యక్తి ఆనవాలు గుర్తుపట్టిన వ్యక్తులు తూప్రాన్ పోలీస్ స్టేషన్ లో వచ్చి వివరాలను తెలియజేయాలని ఎస్ఐ శివానందం కోరారు.

## వసతి గృహాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**నారాయణపేట, నవంబర్ 28 (నిఘా న్యూస్):** జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల( ఆనంద నిలయం), ఎస్సీ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా స్థానిక ఎస్సీ ఆనంద నిలయానికి వెళ్లిన కలెక్టర్ అక్కడ విద్యార్థినులకు వడ్డిస్తున్న అల్పాహారాన్ని పరిశీలించారు. వంట గదిలో నిల్వ ఉంచిన కూరగాయలను చూశారు. అనంతరం డార్మెటరీకి వెళ్లి విద్యార్థినులకు సరిపడా దుప్పట్లు ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. చివరగా వసతి గృహం లోని మెనూ బోర్డును చూసి గురువారం నాటి అల్పాహారం కిచిడి ఉండగా విద్యార్థినులకు జీరా రైస్ వడ్డించిన విషయాన్ని గుర్తించిన కలెక్టర్ అక్కడి సిబ్బందిని ప్రశ్నించారు. మెనూ ప్రకారం కాకుండా వేరే అల్పాహారం ఎలా ఇస్తారని నిలదీశారు.ఇకపై క్రమం తప్పకుండా మెనూ ప్రకారం నాణ్యత తో కూడిన ఆహారాన్ని అందించాలని సూచించారు.

## డా.రాజ్ నారాయణకు ప్రముఖుల సన్మానం




**హైదరాబాద్, నవంబర్ 28 (నిఘా న్యూస్):** ఇటీవల అమెరికా నుండి నార్త్ యూనివర్సిటీ ఆఫ్ ఎక్సెస్ నుండి అవార్డు సన్మానం పొందటంతో పాటు నాలుగు దశాబ్దాలుగా నిర్విరామంగా సమస్యల కార్యక్రమాలు నిరంతరం పాటుపడుతున్న తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొ. బాల్ కిష్టారెడ్డి, న్యాయమూర్తులు జస్టిస్ డాక్టర్ జి.చంద్రయ్య, జస్టిస్ పిఎస్.నారాయణ, డా.రవితేజ, డా.మేజర్ డిజె.సుధా, హైకోర్టు మాజీ ప్రభుత్వ ప్లీడర్ ప్రముఖ న్యాయవాది డిఎల్.పాండు శాలువా, జ్ఞాపిక మెమొంటుతో ఘనంగా సన్మానించి అభినందించారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై సదస్సు




**శ్రీకాళహస్తి, నవంబర్ 28 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తిలోని ప్రెస్ క్లబ్ నందు తిరుపతి ప్రగతి సంస్థ డైరెక్టర్.కె.వి.రమణ ఆధ్వర్యంలో బాల్య వివాహాల పైన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అయన మాట్లాడుతూ 2030 నాటికీ భారతదేశంలో పూర్తిగా బాల్యవివాహాలు నిర్మూలించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిన్న ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో తిరుపతి కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సును నిర్వహించామని పేర్కొన్నారు. ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో అనేక గ్రామాలలో పాఠశాలలలో విద్యార్థిని, విద్యార్థులకు తల్లిదండ్రులకు, బాల్య వివాహలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తూ బాల్య వివాహలు నిర్మూలించడానికి ప్రగతి సంస్థ అనేక విధాలుగా కృషి చేస్తుందని వివరించారు. ఈ సమావేశంలో విన్స్ డైరెక్టర్ మీరా,ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజారెడ్డి, కమ్యూనిటీ సోషల్ వర్కర్లు మధు కుమార్, మల్లికార్జున పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే కు ఘన నివాళులు

**రామంతపూర్, నవంబర్ 28 (నిఘా న్యూస్):** సామాజిక సంస్కర్త, బహుజన చైతన్యదీపిక మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం ఏ.జలీల్ భాషా ఆధ్వర్యంలో అలీ కేఫ్ వద్ద గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవివక్ష నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన పూలే తరతరాలకు మార్గదర్శి అని కొనియాడారు. మహాత్ముడు పూలే చూపిన బాటను అనుసరిస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టిందని గుర్తుచేశారు. భారతదేశంలోని మహాత్మా అని అనిపించుకున్న ఏకైక వ్యక్తి మహాత్మ పూలే అని మహిళా హక్కుల సాధనకై ప్రయనించిన మహానుభావుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి గా వారు చేసిన సేవలు ప్రపంచ దేశాల భారతీయులు మరువలేదని అంతటి మహానుభావుని ఆశయాలను ప్రజల ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల జంగయ్య, మల్లేష్, రబ్బాని, నదీమ్, వాసిమ్ ఇస్మాయిల్, సాయి తదితరులు పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే కు ఘనంగా నివాళులర్పించారు.



## అభినవ జ్యోతిరావు పూలే రేవంత్ రెడ్డి



### ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి

**చిలుకా నగర్, నవంబర్ 28 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. చిల్కానగర్ చౌరస్తా లో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వం నడుస్తోందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని బీసీల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు. బీసీ కుల గణన చేపట్టి అభినవ పూలేగా సేవ చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, బజారు జగన్నాథ్ గౌడ్ లూకాస్, అకిటి ఆగం రెడ్డి కొంపల్లి బాల్‌రాజ్ చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు ముల్కపల్లి రాజేష్ శ్రీకాంత్ గౌడ్, నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్, సల్ల ప్రభాకర్ రెడ్డి అమర్, సత్యం, బొట్టు రాజేష్ నవీన్ యాదవ్, కుమార్, సుబ్బారెడ్డి, గీత, విజయ, ప్రేమలత, సమత జ్యోతి, సంధ్య, గండికోట గణేష్, దండుగల శంకర్ జగదీష్ శ్రీరాములు, రాధా క్రిష, సాయిలు, సుబ్బారావు, డేవిడ్, బియం కిరణ్ శివ, శేఖర్ ఫన్నీ కుమార్ వెంకటేశ్వర్లు, కిరణ్ సోనా తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన జడ్పీ సీఈవో

### పౌష్టికాహారంతోనే విద్యార్థుల ఎదుగుదల



**తూప్రాన్, నవంబర్ 28 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్, వెల్దుర్తి, నర్సాపూర్ మండలాల్లోని మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాలలను అధికారికంగా సందర్శించారు. పాఠశాలల పనితీరును క్షుణ్ణంగా అంచనా వేశారు, విద్యార్థి సంక్షేమం, విద్యా నాణ్యత, కార్యాచరణ సామర్థ్యం వంటి కీలక అంశాలలో నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడడం ఈ పర్యటన ప్రాథమిక ఉద్దేశ్యం. తన తనిఖీలో భాగంగా విద్యార్థులలో ఆరోగ్య పరిస్థితులను పరిశుభ్రత, ఉన్నత ప్రమాణాలను నిర్వహించడంపై సీఈఓ నొక్కిచెప్పారు. శారీరక, మానసిక వికాసాన్ని పెంపొందించడంలో సరైన పోషకాహారం కీలక పాత్రను గుర్తించి, విద్యార్థులకు పౌష్టికాహారం, పరిశుభ్రమైన భోజనాన్ని అందించడానికి ప్రాధాన్యతనివ్వాలని ఆయన పాఠశాల పరిపాలనకు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాల్సిన అవసరాన్ని హెచ్చరించారు. అనారోగ్యాల నుండి వారిని రక్షించడానికి నివారణ ఆరోగ్య చర్యలను అమలు చేయాలని పాఠశాలల అధికారులను కోరారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా, సమర్థవంతమైన వైద్యసహాయం అందించాలని, విద్యార్థులందరి శ్రేయస్సును నిర్ధారించాలని ఆయన పిలుపునిచ్చారు. పాఠశాలల్లో నియమాలు నిబంధనలను తూచ తప్పక నిర్వహించాలన్నారు. విద్యార్థుల భద్రత, క్రమశిక్షణ, సమగ్రాభివృద్ధికి ఈ మార్గదర్శకాలు అవసరమని ఆయన వివరించారు. అంకిత భావంతో వృత్తి నైపుణ్యంతో తమ బాధ్యతలను నిర్వర్తించాలని ఉపాధ్యాయ సిబ్బందికి నిర్దిష్టమైన సూచనలను అందించారు. నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విద్యార్థుల్లో అకడమిక్ ఎక్సలెన్స్‌తో పాటు మొత్తం వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే వాతావరణాన్ని పెంపొందించడంపై దృష్టి సారించాలని సిఇఒ ఉపాధ్యాయులకు సూచించారు. ఈసూచనలతో పాటు, రెసిడెన్షియల్ పాఠశాలల మొత్తం పనితీరును మెరుగు పరచడానికి ఉద్దేశించిన ఆచరణాత్మక సూచనలను సీఈఓ పంచుకున్నారు. వారు ఎదుర్కొనే ఏవైనా సవాళ్లను చురుగ్గా ఎదుర్కోవాలని విద్యార్థులు రాణించటానికి మద్దతు ప్రేరణనిచ్చే అభ్యాస వికాసాన్ని సృష్టించేందుకు ఒక బృందంగా సహకరించాలని సిబ్బందిని ఆయన ప్రోత్సహించారు. ఈ తనిఖీల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ, ఎంఈవో పాల్గొన్నారు.

## చక్రేశ్వర స్వామికి శత రుద్రీయ అభిషేకం



**శ్రీకాళహస్తి, నవంబర్ 28 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి తొట్టంబేడు మండలం, నెల్లిమాను కండ్రిగ గ్రామంలో కార్తీక మాసం త్రయోదశి సందర్భంగా శ్రీ చండికా పరమేశ్వరీ సమేత శ్రీ చక్రేశ్వరస్వామి దేవాలయంలో శ్రీ చండికాబింకా వ్యవస్థాపకులు సింగరాజు ప్రకాశం శాస్త్రి పీఠం ట్రస్ట్ శ్రీ చక్రేశ్వరస్వామి వారికి రుద్రేకాదశిని 121(శత రుద్రీయ) అభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. ముందుగా స్వామివారికి సుగంధర్ ద్వ్యాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగరాజు మనీ, సునీల్, చంద్రశేఖర్ శాస్త్రి, అశోక్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో కార్తీకమాసం వన భోజనాలు



**శ్రీకాళహస్తి, నవంబర్ 28 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు కార్తీక మాసం సందర్భంగా కార్తీక వన భోజనాలను దేవస్థానం అనుబంధమైన భరద్వాజతీర్థం లోని గంగా సదన్ వద్ద కార్తీక వన భోజనాలను దేవస్థానం కార్యనిర్వణాధికారి టి.బాపిరెడ్డి దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, అధికారులు వారి కుటుంబ సభ్యులు పట్టణ ప్రముఖులు, ప్రజలు, భక్తులు కార్తీక వన భోజనాల్లో పాల్గొన్నారు.

## గౌతమ్ నగర్ లో మహాత్ముడికి ఘన నివాళులు



**మల్కాజిగిరి, నవంబర్ 28 (నిఘా న్యూస్):** మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని గౌతమ్ నగర్ చౌరస్తాలో నిర్వహించిన వర్ధంతి వేడుకలలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ తో పాటు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బాల్యవివాహాల రద్దు అంటరానితల నిర్మూలన తోపాటు నిరక్ష రాసే అతను అక్షరాస్యతగా తీర్చి దిద్దిన మహానీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు.

## డొక్కా సీతమ్మ స్ఫూర్తితో అన్నదానం



**శ్రీకాళహస్తి, నవంబర్ 28 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తి పట్టణం నందు మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. 20వ వారం బస్టాండ్ సెంటర్లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తోట గణేష్, తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్, ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, ఉపాధ్యక్షులు రవి కుమార్ రెడ్డి, జ్యోతిరామ్, పేట చిరంజీవి, హేమంత్ కుమార్, తేజ, దినేష్, హరి,ఉదయ్, లక్ష్మణ్, రమణ యాదవ్, మహేష్,ముని తదితరులు పాల్గొన్నారు.

## పూలే విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**మల్లాపూర్, నవంబర్ 28 (నిఘా న్యూస్):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే 134 వర్ధంతి సందర్భంగా మల్లాపూర్ చౌరస్తాలో గల పూలే విగ్రహానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డితో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికంతో చదువుకు నోచుకోని దళితుల, స్త్రీల విద్యకై పాటుపడిన గొప్ప మానవతావాది పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, బైరి నవీన్ గౌడ్,ఉల్లెం బాలరాజు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ



**మల్కాజిగిరి, నవంబర్ 28 (నిఘా న్యూస్):** డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జన సభ విజయవంతం చేయాలని మల్కాజిగిరి మాల సంఘం నేతలు కోరారు. సభ విజయవంతం చేసేందుకు అందరు కృషి చేయాలని తీర్మానం చేశారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ కుమార్, జి.తేంద్రనాథ్, ఎస్.ఆర్.ప్రసాద్, చంద్రశేఖర్, ఇందిరా ప్రియదర్శిని, సానాది శంకర్, నాగరాజు,యాది రాఘవన్, కృష్ణమూర్తి, సుధాకర్, ప్రశాంత్ శివ తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో మౌలిక వసతుల కల్పనకు కృషి



**పహాడీషరీఫ్, నవంబర్ 28 (నిఘా న్యూస్):** వార్డులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు 21వ వార్డ్ కౌన్సిలర్ షేక్ అఫ్జల్ అన్నారు. జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో సిసి రోడ్డు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితా రెడ్డి సహకారంతో ఇప్పటివరకు కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేయించడం జరిగిందన్నారు. వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## గుండ్లపోచంపల్లిలో పూలే వర్ధంతి వేడుకలు



**మేడ్చల్, నవంబర్ 28 (నిఘా న్యూస్):** గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని లక్ష్మినగర్ కాలనీ లో ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి వేడుకలు మున్సిపల్ కౌన్సిలర్ దొడ్ల మల్లిఖార్జున్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషిచేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ దొడ్ల మల్లిఖార్జున్ ముదిరాజ్, నాగరాజు, రవి గౌడ్, కిషన్, శ్రీధర్, మహేష్, విక్రం, అభిలాష్, సూరి తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే అండర్ పాస్ ఏర్పాటుకు స్థల పరిశీలన



**మేడ్చల్, నవంబర్ 28 (నిఘా న్యూస్):** గుండ్లపోచంపల్లి నుండి కెవిరెడ్డి నగర్ వైపు వెళ్లేందుకు రైల్వే అండర్ పాస్ లేకపోవడంతో స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులకు గురైతున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ కు స్థానిక బిజెపి నాయకులు గతంలో వినతిపత్రాలు అందజేశారు. ఈ మేరకు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కేంద్ర రైల్వే శాఖ మంత్రి కి దృష్టికి తీసుకెళ్లగా గురువారం రైల్వే అధికారులు బృందం గుండ్లపోచంపల్లి రైల్వే అండర్ పాస్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన చేశారు. ఈ మేరకు అధికారులు రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైల్వే సీనియర్ డి.ఈ.ఎన్ ముత్యాలు నాయుడు, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ ఐ.ఓ.బి విద్యాసాగర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్, మున్సిపల్ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్, నాయకులు రవీందర్ గౌడ్, శ్రీధర్, విక్రమ్, నాగరాజు, నరేష్, నవీన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తరగతి గదులను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే

### హాజరైన కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి



**మౌలాలి, నవంబర్ 28 (నిఘా న్యూస్):** మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ కంపెనీ ద్వారా మంజూరైన సిఎస్ఆర్ నిధులతో మరమ్మత్తులు పూర్తవడంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, భారత్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ జనరల్ మేనేజర్స్ కే శ్రీనివాస్, సిహెచ్ విశ్వనాథన్, కందుకూరి రవితో కలిసి తరగతి గదులను ప్రారంభోత్సవం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వస్తువుల ఏర్పాటుకు భారత్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ముందుకు వచ్చి సహాయం చేసిందని, పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం అయిన భారత్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పనుల అంచనా విలువ రూపాయలు 21 లక్షలు, ఈ నిధులతో పాఠశాల ప్రహరీ గోడ, నీటి పంపు, తరగతి గదులకు రంగులు, టాయిలెట్స్, మెయిన్ గేటు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేందర్ రెడ్డి, సిబ్బంది, బెల్ కంపెనీ ఫైనాన్స్ హెడ్ బి.శ్రీనివాస్ రావు, ఎంప్లాయ్స్ యునియన్ ప్రెసిడెంట్ సౌందర్ రాజు, ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నీలు కుమార్ సింగ్, స్థానిక నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, వెంకటాచారి, భూపతి అశోక్, చంద్ర మోహన్, ఉల్లెం బాలరాజు నవీన్ గౌడ్ కొయ్యడ జైపాల్, జ్యోతి, శాంసన్, సంతోష, అశోక్ రెడ్డి, బాల్ నరసింహ, నిసార్ అహ్మద్ గోరి, వసంతరావు, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే ఆఫ్ ఇండియా వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించండి

### జిహెచ్ఎంసి కమిషనర్ ను కోరిన కార్పొరేటర్ గీత



**చిలుకానగర్, నవంబర్ 28 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ గీత ముదిరాజ్ నూతనంగా జిహెచ్ఎంసి కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ ఇలం బర్తికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిల్కానగర్ డివిజన్ కి పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది. సర్వే ఆఫ్ ఇండియా చౌరస్తాలో పాదాచారులకు రోడ్డు క్రాసింగ్ చేయాలంటే చాలా ఇబ్బందికరంగా మారిందని సర్వే ఆఫ్ ఇండియా సిగ్నల్ పాయింట్ వద్ద ఫుటోవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది. చిల్కానగర్ చౌరస్తా నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు ఎస్ ఎన్ డి పి ద్వారా ట్రంక్ లైన్లు ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది. చిలుక నగర్ డివిజన్ లో ఎక్కువ శాతం పేద ప్రజలు నివసించే ప్రాంతం కాబట్టి డివిజన్ లో ఒక మల్టీ యుటిలిటీ ఫంక్షన్ హాల్ ని ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది. ప్రతిపాదించిన పనులను వీలైనంత త్వరలో దశలవారీగా నిధులు మంజూరు చేస్తానని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలం బర్తి హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు.

# వలిగొండలో జ్యోతిరావు పూలే వర్ధంతి

### కేవీపీస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం



**వలిగొండ, నవంబర్ 28 (నిఘా న్యూస్):** వలిగొండ పట్టణ కేంద్రంలో సామాజిక సమానత్వం కోసం పోరాడి అందరికీ విద్య అందాలనే పోరాడిన సాంఘిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిబాపూలే అని అయన జీవితాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం పిలుపు నిచ్చారు. గురువారం వలిగొండ మండల కేంద్రంలో కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన జ్యోతిబాపూలే 134వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో సామాజికంగా అందరికీ అన్ని రకాల అవకాశాలు ఉండాలని విద్య కేవలం కొన్ని వర్గాలకే కాకుండా అన్ని వర్గాల వారికి ముఖ్యంగా మహిళలకు అందుబాటులోకి తేవాలని తన జీవితాంతం పోరాడి తన భార్యని ఉపాధ్యాయురాలిగా మార్చిన గొప్ప సంఘసంస్కర్త సామాజిక విప్లవకారుడు జ్యోతిబాపూలే అని అయన ఆశయాలను ముందుకు తీసుకుపోయేందుకు నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో అంటరానితనం, కుల వివక్షత, అసమానతలు సమాజాన్ని విచ్చిన్నం చేస్తున్నాయని సమాజంలో బాల్య వివాహాలు మహిళల హక్కులను కాల రాస్తున్నాయని బాల్య వివాహాలను అరికట్టాలని పోరాడిన ధీశాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు ఏటేల్లి నరసింహ,పోలేపాక గణేష్,బుడిగ జంగాల సంఘం జిల్లా నాయకులు ఎదురుగట్ల యాదగిరి, చిందు కళాకారుల సంఘం జిల్లా నాయకులు గడ్డం సుదర్శన్,కెవిపిఎస్ మండల నాయకులు వేముల లక్ష్మయ్య, కలిమేర నరేష్, కొరబోయిన మహేష్,వేముల రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

- అధికారుల నిర్లక్ష్యం పై కలెక్టర్ దృష్టి సారించాలి
- బీసీ పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



**పెబ్బేరు, నవంబర్ 28 (నిఘా న్యూస్):** మదనాపురం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని,ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గురువారం మదనాపూర్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడ ప్రిన్సిపల్, విద్యార్థులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వనపర్తి కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని, విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఈ మధ్యనే డైట్, కాస్మొటిక్ ఛార్జీలు 40 శాతం పెంచిందన్నారు.ఓ వైపు ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుంటే, కొంత మంది అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం చేయడానికి తమవంతు కృషి చేస్తామన్నారు. గతంలో రెండు సార్లు ఇలాంటి ఘటనలే జరిగాయని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ని కోరారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి విద్యార్థులకు మానసిక వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన కౌన్సెలింగ్ నిర్వహించడంతో పాటు వారంలో ఒకరోజు గురుకుల,సంక్షేమ వసతి గృహాలను సందర్శించి అక్కడే నిద్రించే కార్యక్రమం చేపడితే ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జేఎసి నాయకులు వజగౌని వెంకటన్న గౌడ్, మహేందర్ నాయుడు, అంజన్న యాదవ్, గంధం నాగరాజు,శివ నాయక్, రాఘవేందర్ గౌడ్, గాలిగల్ల సాయిబాబ, శివశంకర్, గౌతమ్ శంకర్,శ్రీనివాస్ గౌడ్,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు నెలలుగా తాగునీటికి కటకట

### జలమండలి జిఎంను కలిసిన కార్పొరేటర్ కళ్లెం



**హయత్ నగర్, నవంబర్ 28 (నిఘా న్యూస్):** ప్రభుత్వాలు మారినా ప్రజల ఇక్కట్లకు కొదవలేదు. హయత్ నగర్ లో రోజురోజుకు పెరిగిపోతున్న కాలనీల సంఖ్య. పలు కాలనీలలో నూతన రోడ్ల అవశ్యకత ఉండగా మరో వైపు మురుగు కాలువల వల్ల త్రాగునీటి కాలుష్యం వెంటాడుతున్న హయత్ నగర్ డివిజన్. హయత్ నగర్ డివిజన్లో ప్రజల సమస్యల పట్ల నిరంతరాయంగా శ్రమిస్తున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి. రాఘవేంద్ర నగర్ కాలనీలో ఆరు నెలలుగా నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికై జలమండలి అధికారులను కలిసిన కళ్లెం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ లోని రాఘవేంద్ర కాలనిలో గతా ఐదు, ఆరు నెలలుగా త్రాగునీరు నిర్దిష్ట సమయానికి రావడం లేదన్నారు. సంబంధిత జలమండలి సిబ్బంది నిర్లక్ష్యం వల్ల కాలనీ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నా రన్నారు. కాలనీ వాసులతో కలిసి స్థానిక డివిజన్ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి నేడు స్వయంగా జలమండలి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ ను కలిశారు. జలమండలి అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇప్పటికైనా డివిజన్ వాసులకి ఎలాంటి త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని జలమండలి జనరల్ మేనేజర్ కు వివరించారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు చిన్న లింగ రెడ్డి హరినాథ్ బాబు నరహరి జనార్ధన్ రెడ్డి బుచ్చి రెడ్డి సుబ్రహ్మణ్యం బీజేపీ నాయకులు జంజ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ బిజెపి క్రియాశీల సభ్యుడిగా వంశీ విజయ్



**మేడ్చల్, నవంబర్ 28 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ బీజేవైఎం అధ్యక్షుడు కానుకంటి వంశీ విజయ్ వంజరి మేడ్చల్ పరిధిలో 100 సభ్యత్వం పూర్తి చేసిన సందర్భంగా మేడ్చల్ రూరల్ బిజెపి ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి బిజెపి క్రియాశీల సభ్యత్వం అందజేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శి లవంగ శ్రీకాంత్,బీజెవైఎం మేడ్చల్ మున్సిపాలిటీ నాయకులు గౌలికార్ మహేష్,బీజెవైఎం కార్యదర్శి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ లో పూలే వర్ధంతి వేడుకలు



**రామంతపూర్, నవంబర్ 28 (నిఘా న్యూస్):** మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి కార్యక్రమంలో పూలే విగ్రహానికి రామంతపూర్ కార్పొరేటర్ శ్రీవాణి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడని పేర్కొన్నారు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారు. విద్య, విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు పాటుపడిన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకటరావు, సీనియర్ నాయకులు ముత్తినేని జగదీష్, ఉలుగొండ నారాయణదాసు, తాళ్ల మంగ గౌడ్, వీణ, కందకట్ల దయానంద్ రెడ్డి, వేముల తిరుపతయ్య,శీలం సోమశేఖర్, కామేశ్వరరావు, తమ్మలి రవి, దర్శనాల సుధాకర్, డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టును పరామర్శించిన టిజేయు నేతలు



**వలిగొండ, నవంబర్ 28 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజుపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కోశాధికారి నీలం నరేందర్ తల్లి ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకొని గురువారం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా, జిల్లా కమిటీ సభ్యులు కలిసి వారి ఇంటికి వెళ్లి పరమార్శించి, మనోధైర్యాన్ని కల్పిస్తూ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన టి జె యు సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు, జిల్లా మహిళా విభాగం కార్యదర్శి కంది చంద్ర కళ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్, రవ్వ శివ,జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ అజీజ్, బోద విజయ్ పాల్గొన్నారు.

## పురాతన భవనం.. కూల్చివేయాలని హెచ్ఆర్సీలో ఫిర్యాదు




**హైదరాబాద్, నవంబర్ 28 (నిఘా న్యూస్):** సికింద్రాబాద్ ఎస్పి రోడ్డులో ఉన్న పార్క్‌లేన్‌లోని న్యాన్‌కింగ్ చైనీస్ రెస్టారెంట్ శిథిలావస్థలో ఉందని, దాని వల్ల జన జీవనానికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున దానిని వెంటనే కూల్చివేయాలని నేతాజీ ఫౌండేషన్ హెచ్ఆర్సీ, జిహెచ్ఎంసీ, హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయంతో ఫిర్యాదు చేశారు. ఈ భవనం చాలా పురాతనమైనదని సీనియర్ సివిల్ ఇంజనీర్ల అధికారుల బృందం రిపోర్ట్ ఇచ్చారు. ఏ చిన్నపాటి భూకంపం సంభవించినా, భారీ వర్షాలు కురిసినా ఈ భవనం కూలిపోయే ప్రమాదం ఉంటుందని ఈ రిపోర్ట్‌లో స్పష్టంగా తెలిపారు. ఈ భవనం 100 సంవత్సరాల పురాతనమైనదని, ఈ భవనం నివాసయోగ్యం కాదని నిపుణులు ఈ రిపోర్ట్‌లో వెల్లడించారు. అలాగే భవనంపై వర్షం సమయంలో నీరు నిల్వ వల్ల, అనేక చోట్ల నెర్రెలు చీలడం వల్ల ఈ భవనం మరింత ప్రమాదకరంగా మారింది. 2012లో ఇదే భవనం పైకప్పు కూలడం వల్ల న్యాన్‌కింగ్ చైనీస్ రెస్టారెంట్ చెఫ్ మరణించారు, రెస్టారెంట్ యజమానికి గాయాలయ్యాయి.

## ఆలయ భూముల పరిరక్షణకు కృషి


### ఆలయ అభివృద్ధి కోసం పలు తీర్మానాలు

### ఆలయ చైర్మన్ నామ్ రాజిరెడ్డి



**రామంతాపూర్, నవంబర్ 28 (నిఘా న్యూస్):** రామంతపూర్ లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం పాలకమండలి సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో ఆలయ పునర్నిర్మాణం, కళ్యాణ మండపం, ఆలయ భూముల పరిరక్షణ కోసం చర్చించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ నామ్ రాజిరెడ్డి మాట్లాడుతూ పాలక మండలి సమావేశంలో చర్చించిన అంశాలు అమలయ్యేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నూతనంగా ఏర్పడిన పాలక మండలి ఆలయ అభివృద్ధి కోసం పాటు పడేందుకు తగిన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో నరేందర్ ఆలయ చైర్మన్ నామ్ రాజి రెడ్డి ఇ.సతీష్ గౌడ్ బొడ్డు బాలయ్య ముత్యాల జంగయ్య మోగిలి లింగం ఎం శోభ ఆలయ పూజారి మోత్కురి శేఖర్ బాబు శర్మ పాల్గొన్నారు.

## బిక్కవోలులో పూలే వర్ధంతి వేడుకలు




**బిక్కవోలు, నవంబర్ 28 (నిఘా న్యూస్):** బిక్కవోలు గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిక్కవోలు మండల ఎంపీపీ బుద్ధ కన్నారావు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా, స్త్రీ పురుషుల విద్యను అభ్యసించాలని విశ్వసించిన మహోన్నతమైన వ్యక్తి జ్యోతిరావు పూలే అని ఆయన అన్నారు. అనంతరం రంగాపురం గ్రామ సర్పంచ్ గండికోట వీరభద్రరావు మాట్లాడుతూ ఈ కాలం యువత జ్యోతిరావు పూలే లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని జ్యోతిరావు పూలే ప్రతి స్త్రీ చదువు కోవాలనే ధ్యేయంతో ముందుగా తన భార్యకు విద్య నేర్పి ఆమె ద్వారా మహిళలకు చదువు అవసరం అని తెలియజేసిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి), పోతుల రవీంద్ర పాపారెడ్డి, మాజీ ఎంపీటీసీ బుద్దాల ప్రహ్లాద్ కుమార్ కాపవరం, రైతు విభాగం అధ్యక్షుడు పోతుల రంగారెడ్డి, బి.శ్రీనివాస కుమార్, మల్లి బాబు తోటపేట, గండికోట అప్పారావు నక్క సాయిబాబు సాగర్ మొదలగువారు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**మేడిపల్లి, నవంబర్ 28 (నిఘా న్యూస్):** శాఖపరమైన మరమ్మత్తులు నిర్వహణ పనులు, చెట్ల కొమ్మలను కత్తిరించడం కోసం 33/11 కేవీ పర్వతపూర్ సబ్ స్టేషన్ నుండి 11 కేవీ సత్య నారాయణ పురం ఫీడర్ కారణంగా ఈనెల 29 వ తేదీ శుక్రవారం ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పీర్జాదిగూడ ఏఈ ఆర్ సత్యనారాయణ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఆ సమయంలో వెంకట రమణపురం, సత్యనారాయణపురం,సాయి ఐశ్వర్య కాలనీ, పర్వతపూర్ పాత గ్రామ పంచాయతీ ప్రాంతం, సాయి మహదేవ్ నగర్, ఇంద్ర ప్రస్థ ఎన్క్లేవ్, మొదలగు కాలనీలలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. వినియోగదారులు వ్యాపారస్తులు తమ సిబ్బందితో సహకరించాలని పీర్జాదిగూడ ఏ ఈ ఆర్ సత్యనారాయణ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## దీక్షా దివస్ విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపు



**సంగారెడ్డి, నవంబర్ 28 (నిఘా న్యూస్):** ఈనెల 29న జరగనున్న దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పిలుపునిచ్చారు. కంది జిల్లా పార్టీ కార్యాలయంలో దీక్ష దివస్ ఏర్పాట్లను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గురువారం స్వయంగా పరిశీలించారు. ఈ సంధర్బంగా మాట్లాడుతూ తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో నినాదంతో కేసీఆర్ దీక్షకు దిగిన రోజు తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమన్నారు. సంగారెడ్డి పట్టణంలో భారీగా కేసీఆర్ దీక్షా దివస్ కటౌట్లను ఏర్పాటు చేయడంతో పాటు కంది చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ భవనాలను గులాబీ మయంగా మార్చే ఏర్పాట్లు చేపట్టినట్లు వివరించారు. శుక్రవారం ఉదయం సంగారెడ్డి పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళు లర్పిస్తారు. కలెక్టరేట్ ఎదుట ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు సమర్పిస్తారు. కంది బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరణ, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల సమర్పణ, కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయనున్నారు. 11గంటలకు దీక్ష దివస్ కార్యక్రమం ప్రారంభం కానుంది. ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నేతలు, ముఖ్య కార్యకర్తలు హాజరవ్వాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో జైపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఆర్. వెంకటేశ్వర్లు, మోహన్ రెడ్డి, విఠల్, శ్రవణ్ రెడ్డి, వాజిత్, కట్టు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ ఒకటిన.. పద్మశాలి సంఘం వన భోజనాలు



**అంబర్ పేట, నవంబర్ 28 (నిఘా న్యూస్):** అంబర్ పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ ఒకటవ తేదీన 12వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉస్మానియా యూనివర్సిటీలోని ఫ్యాకల్టీ క్లబ్ లో కార్తీకమాస వన భోజనాలు, పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ఇస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు వర్కాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి చిలక శికుమార్, కోశాధికారి భీమనపల్లి అశోక్ లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ రాజ్యసభ సభ్యుడు రాపోలు ఆనంద భాస్కర్, రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్, తెలంగాణ బీసీ కమిషన్ తొలి చైర్మన్ బి.ఎస్.రాములు తదితరులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గం పద్మశాలి సంఘం కులబాంధవులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రామాన్ని విజయవంతం చేయాలని కోరారు. వివరాలకు 9391396698 లో సంప్రదించాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

### ట్యాబ్ ఎంట్రీ వెంటనే చేయాలని ఆదేశాలు

### వ్యవసాయ అధికారి ప్రమోద్ కుమార్



**ధర్మపురి, నవంబర్ 28 (నిఘా న్యూస్):** ధర్మారం మండలంలోని వ్యవసాయ సహకార సంఘం పత్తిపాక ఆధ్వర్యంలోని మల్లాపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్నరకాలను గుర్తించే పరికరాలు అన్ని కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఏమైనా అనుమానాలుంటే ఏఈవో ను సంప్రదిస్తే గ్రెయిన్ కాల్లిపర్ పరికరంలో చూసి రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఒకే అన్న తర్వాత మిల్లర్లు ఏమైనా ఇబ్బంది పెడితే వాటిని పరిష్కరించే బాధ్యతను ఏఈవోలకే అప్పగించమన్నారు. ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో లేని వాటికి కేంద్రాల్లో ఏఈవోలు గ్రెయిన్ కాల్లిపర్ పరికరంతో గింజ పొడవు, వెడల్పు కొలతలు తీస్తారు. నిర్ణీత ప్రమాణాలకు లోబడి ఉంటే జాబితాలో లేకున్నా బోనస్ వస్తుందన్నారు. అనంతరం ట్యాబ్ఎంట్రీలు ఎందుకు ఆలస్యం చేస్తున్నారని సొసైటీల సభ్యులను ప్రశ్నించారు. ట్యాబ్ఎంట్రీ ఆలస్యం చేయడం వల్ల వడ్ల పైసలు ఆలస్యంగా వస్తాయని తెలిపారు. వడ్లు కొనుగోలు ప్రక్రియ ముగియగానే వెంటవెంటనే లారీలలో మిల్లులకు తరలించాలని లేకుంటే సెంటర్ ఇంఛార్జి లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కాంటా వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని మిల్లర్లు దిగుమతి చేసుకోనట్లయితే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఏరోజు కారోజు ట్యాబ్లో నమోదు చేసి రైతులకు సకాలంలో బిల్లులు అందేలా చూడాలన్నారు. ఏఈఓ శివ,రైతులు వెంట ఉన్నారు.

## వాల్యూ మార్ట్.. హైపర్ మార్కెట్ ప్రారంభించిన నటుడు బాలకృష్ణ




**నాచారం, నవంబర్ 28 (నిఘా న్యూస్):** నాచారం డివిజన్లో వాల్యూ మార్ట్ హైపర్ మార్కెట్ ప్రారంభోత్సవం జరిగింది. ముఖ్య అతిథులుగా హిందూపురం ఎమ్మెల్యే సిని నటుడు బాల కృష్ణ, స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నాచారం కార్పొరేటర్ శాంతి హాజరయ్యారు. సినీ నటుడు బాలకృష్ణ మార్ట్ ప్రారంభించారు. నాచారం డివిజన్ లో సందడి నెలకొంది. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు ఎంబీబీఎస్ సీటు సాధించిన వారికి ఫీజు చెల్లించడం నిజంగా అభినదనీయం అని హిందూపురం ఎమ్మెల్యే, సిని నటుడు బాల కృష్ణ అన్నారు. నాచారం హైపర్ మార్ట్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఎంబీబీఎస్ విద్యార్థులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అండగా నిలవడం అభినందనీయం అన్నారు. నియోజవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్న బిఎల్ఆర్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి, మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## డీఈఓను సన్మానించిన ఎంఈఓ



**పెబ్బేరు, నవంబర్ 28 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా డిఈఓగా గురువారం పదవి బాధ్యతలు స్వీకరించిన అబ్దుల్ గని ను పెబ్బేరు మండల విద్యాధికారి జయరాములు వనపర్తి జిల్లా కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.

## జర్నలిస్టుల యూనియన్ నూతన కార్యవర్గం



**వలిగొండ, నవంబరు 28 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. గౌరవ అధ్యక్షులుగా మారగోని శ్రీనివాస్ అధ్యక్షులుగా బాలగోని హనుమంత్ ఉపాధ్యక్షులుగా రెబ్బ కుమార్ స్వామి ,ప్రధాన కార్యదర్శిగా బల్గూరి వెంకటరెడ్డి, కార్యదర్శిగా దేశపాక కృష్ణ స్వామి,కోశాధికారిగా మార్క భగవంత మీడియా ప్రతినిధిగా సంగిశెట్టి క్రిస్టోఫర్ సభ్యులుగా బొడిగే సుదర్శన్, సొటవెంకటేశం దంతూరి లక్ష్మయ్య నీలం నరేందర్, కూచిమల్ల నగేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని, తన మన బేధం లేకుండా న్యాయం కోసం ధర్మం కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు మాట్లాడటం జరిగింది. ఎన్నికైన సభ్యులందరికీ కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## 135 కిలోల గంజాయి స్వాధీనం



**పాడేరు, నవంబర్ 28 (నిఘా న్యూస్):** పాడేరు నుండి విశాఖ మీదుగా తమిళనాడుకు తరలిస్తున్న గంజాయిని దువ్వాడ పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. అగనంపూడి టోల్ ప్లాజా వద్ద కారులో తరలిస్తున్న 135 కిలోల గంజాయితో పాటు హాలిష్ ఆయిల్ ను పట్టుకుని స్టేషన్ కు తరలించారు. ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్న గంజాయిని ముందస్తు సమాచారం మేరకు పట్టుకున్నారు. గంజాయితో పట్టుబడ్డ ఇద్దరు వ్యక్తులను న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచామని డిసిపి పేర్కొన్నారు.



ఆల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా కుంగ్ ఫు కరాటే మాస్టర్ నలవాల విజయ్ కి పెబ్బేరు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల నాయకులు గోల్డ్ బాల్ స్వామి, సీతార వెంకటేశ్వర్లు, వాకిట బాలరాజు,తిరుమలేష్, జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు సుధాకర్, శాలువాతో ఘనంగా సన్మానించారు.

–పెబ్బేరు, నవంబర్ 28 (నిఘా న్యూస్):

# జర్నలిస్టులపై అక్రమ కేసులు తగదు

### కేసు వివరాలను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లిన సంఘం నేతలు




**శ్రీకాకుళం, నవంబర్ 28 (నిఘా న్యూస్):** జర్నలిస్టులపై ఇటీవల వివిధ స్టేషన్లో తప్పుడు ఫిర్యాదులపై అక్రమ కేసులు నమోదు చేయడాన్ని జిల్లా జర్నలిస్టు సంఘాల అత్యవసర సమావేశం తీవ్రంగా ఖండించింది. ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు సిహెచ్ జగదీష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ప్రధాన యూనియన్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్, చిన్న మధ్య తరహా వార్తాపత్రికల సంఘం జిల్లా కార్యవర్గాలు, సీనియర్ నాయకులు హాజరయ్యారు. పలాస కాశీబుగ్గ, టెక్కలి మరికొన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల గురించి చర్చ జరిగింది. ఆ కేసుల్లో బాధితులైన జర్నలిస్టులు తమ ఇబ్బందులను వివరించారు. పలాస లోని అన్నా క్యాంటీన్ నిర్వహకుడు, అక్కడ జరిగిన ఒక సంఘటనతో సంబంధం లేని జర్నలిస్టులను ఇరికిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు ఆ ప్రెస్ క్లబ్ సభ్యులు తెలిపారు. క్యాంటీన్ పై ఒక పత్రికలో వార్త వస్తే, ఇతర పత్రికల్లో వార్త కూడా రాయని జర్నలిస్టులపై కేసు నమోదు చేయడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పలాస డిఎస్పి దృష్టికి, గ్రీవెన్స్ డే నాడు ఎస్పీకి వాస్తవాలను వివరించినట్టు తెలిపారు. ఎఫ్ ఐ ఆర్ లో అట్రాసిటీ సెక్షన్ తోపాటు నాన్ బెయిల్ బుల్ సెక్షన్లు కూడా వేశారని, ఇది రాజకీయ దురుద్దేశం, వ్యక్తిగత ద్వేషాలతో కొందరు ప్రేరేపించడం వల్ల నమోదైన కేసుగా వారు అనుమానం వ్యక్తం చేశారు. 2022లో జనసేన కార్యాలయం పై జరిగిన దాడి కేసును తిరగదోడి, ఆనాడు ఒక పత్రికలో పనిచేసిన జర్నలిస్టును 21వ నిందితునిగా చేర్చి, తాజాగా కేసును దర్యాప్తు చేస్తున్నారని టెక్కలి ప్రెస్ క్లబ్ సభ్యులు తెలిపారు. చానళ్లకు, యూట్యూబ్ ఛానెళ్లు కు ఇష్టానుసారం ఇంటర్వ్యూలు ఇచ్చిన వైసీపీ నాయకురాలు దివ్వల మాధురి, ఒక ప్రముఖ ఛానల్ జర్నలిస్టులతో పాటు ఒక యూట్యూబ్ ఛానల్ పై తప్పుడు ఫిర్యాదు ఇచ్చారని, దాన్ని కూడా పోలీసులు కేసుగా నమోదు చేశారని వివరించారు. శ్రీకాకుళంలో నమోదైన కేసులు కూడా చర్చకు వచ్చాయి. కొన్ని కేసులు వెనక వ్యక్తిగత కక్షలతో కొందరు జర్నలిస్టుల పాత్ర కూడా ఉందని చాలామంది ప్రతినిధులు విమర్శించారు. ఆరోపణలను సమగ్రంగా విచారించి, వ్యక్తుల వత్తిళ్లకు తలగకుండా ఫిర్యాదు అందిన తర్వాత పోలీసులు ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేస్తే బాగుండేదని సమావేశం అభిప్రాయపడింది. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు, చిన్న, మధ్య తరహా వార్తాపత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నల్లి ధర్మారావు, జిల్లాలో ఒకేసారి జర్నలిస్టులపై నమోదు అవుతున్న కేసుల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. కేసుల్లో ఉన్న జర్నలిస్టులకు తెలియకుండా, వేర్వేరు మార్గాల్లో జిల్లా యూనియన్ కూడా విచారణ చేసిందని చెప్పారు. పలాస-కాశిబుగ్గ జర్నలిస్టులపై నమోదు చేసిన కేసు పూర్తిగా సరైనది కాదని తెలిసినట్టు వెల్లడించారు. టెక్కలి జర్నలిస్టులపై మాధురి ఫిర్యాదులోనూ చేసిన ఆరోపణలు సరైనవి కావని అభిప్రాయపడ్డారు. ఇంటర్వ్యూలో ఇబ్బందికరమైన ప్రశ్నలు అడిగితే జవాబు చెప్పడం మానుకోవాలని, చెప్పిన తర్వాత కేసు పెట్టడం అన్యాయమని అన్నారు. జర్నలిస్టుల గురించి కూడా ఆయన మాట్లాడుతూ చట్టానికి అందరూ సమానులేనని, ఈ విషయం జర్నలిస్టులు గుర్తెరిగి ప్రవర్తించాలని కోరారు. బలవంతపు వసూళ్లు, బ్లాక్ మెయిలింగ్, వ్యక్తిత్వాలను డామేజ్ చేసే తప్పుడు వార్తలు రాయడం వంటి ఆరోపణలు కొంతమంది జర్నలిస్టులపై వస్తున్నాయని, అటువంటి వారిని వెనకేసుకుని ఏపీయూడబ్ల్యూజే పోరాటం చేయలేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియా చాలా వెర్రి తలలు వేస్తుందని, చాలామంది జర్నలిస్టులు దీని మాయలో పడిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తాజా వైఖరి, పిడి యాక్ట్ సవరణను దృష్టిలో పెట్టుకుని వ్యవహరించాలని కోరారు. అక్రమ కేసులుగా భావిస్తున్న వాటిపై ఎస్పీని కలిసి వినతిపత్రం ఇచ్చి, వాస్తవాలను వివరిస్తామన్నారు. యూనియన్ రాష్ట్ర నాయకత్వానికి ఈ కేసుల గురించి సమాచారం అందించామని, ఎస్పీ స్థాయిలో న్యాయం జరుగుతుందన్న ఆశ ఉందని అన్నారు. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా సనపల రమేష్ ను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

# నేరస్తులకు శిక్ష పడేలా.. క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ చేయాలి

## నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**వేములవాడ, నవంబర్ 28 (నిఘా న్యూస్):** సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారుల సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని కేసుల విచారణలో జాప్యం చేయకుండా పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని,పెన్డింగ్ లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై



అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని ప్రతి పోలీస్ పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకోవాలని,నిషేధిత గంజాయి, పీడీఎస్ బియ్యం అక్రమరవాణా, జూదం లాంటి కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా గంజాయి రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిని గుర్తించి కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్),వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, మధుకర్, శ్రీలత, ఎస్ఐ లు ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశ్ కా ప్రకృతి పరీక్షణ్ అభియాన్ పైన అవగాహన

**బెల్లంకొండ, నవంబర్ 28 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని నాగిరెడ్డి పాలెం గ్రామం లో డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో ఆయుష్ కమిషనర్ డాక్టర్ మంజుల డి ఓసమని ప్రాంతీయ ఉపసంచాలకులు డాక్టర్ పద్మజా జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ అనిత, డాక్టర్ శోభారాణి ఆదేశానుసారం దేశ్కా ప్రకృతి పరీక్షణ్" పైన అవగాహన వైద్య శిబిరం నిర్వహించి వారు మాట్లాడుతూ భారతదేశ పౌరులందరకి ఈ యాప్ ఒక నెల రోజులు వరకు అనగా 26 నవంబరు నుండి 25 డిసెంబరు వరకు అందు బాటులో వుంటుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా ప్రతి పౌరుని శారీరక, మానసిక ఆరోగ్యం సమాచారం పొందుపరచి ఉంటుందన్నారు. ఈ అవకాశం ప్రతి పౌరుడు ఆయుష్ డిపార్టమెంట్ ఆయుర్వేద వైద్యుల వద్ద నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ యాప్ నందు ఇటువంటి సమాచారం ఉండటం వలన ప్రతి పౌరుని, ప్రకృతిని అనుసరించి వాళ్ళు పాటించవలసిన దినచర్య, ఋతుచర్య వారి రిజిస్టర్డ్ ఫోన్ నంబర్లకు సమాచారం ప్రభుత్వం ద్వారా ఎప్పటికప్పుడు మెసేజీల రూపంలో పంపటం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ ఈ సదుపాయం వినియోగించుకోవాలని కోరారు. ముందుగా




ప్రతిజ్ఞ చేయించి ఆ తదుపరి వైద్య శిబిరం నిర్వహించే ఆయుష్ మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ కోర్ కమిటీ సభ్యులు వెన్న సీతారామిరెడ్డి గపాల్గొని మందులను పంపిణీ చేయడం జరిగింది ఐసిడిసి సూపర్వైజర్ ప్రమీల అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి పార్వతి నాగేంద్రం అంగన్వాడి టీచర్లు, యోగా టీచర్ కోటేశ్వరమ్మ వెంకట్రామయ్య ఆయుర్వేద శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలపై విద్యార్థులకు అవగాహన

## మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దీప్తి

**మద్దూర్, నవంబర్ 28 (నిఘ న్యూస్):** ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని నారాయణపేట జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దీప్తి తెలిపారు. గురువారం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ- రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై మద్దూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రత్యేకంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు హాజరై మాట్లాడుతూ వాహనదారులు, ప్రజలు, విద్యార్థులు రోడ్డు క్రాస్ చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నిబంధనలను ఓ చిత్రపటం ద్వారా ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలను పాటించాలని ఆమె సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలను తూచా తప్పకుండాగా పాటించినట్లయితే సాధ్యమైనంతవరకు రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చునని ఎంవిఐ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా రోడ్డు



నిబంధనల పై పలు విషయాలను విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, సవిత, పోలీస్ ఏఎస్ఐ, వార్డెన్ జ్యోతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు జాగ్రత్తలతో చెవి నొప్పి దూరం

## ఈఎన్.టి.డాక్టర్.సునంద



**తాండూరు, నవంబర్ 28 (నిఘా న్యూస్):** ప్రతి ఒక్కరు చెవి ఆరోగ్యంను అనుసరించి అవగాహన పెంచుకుని, ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తే చెవి నొప్పి దరిచేరదని ఈ.ఎన్.టి డాక్టర్ సునంద ప్రజలకు భరోసా కల్పించారు. తాండూరు పట్టణ కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దరిమీది రవి శంకర్ ఆధ్వర్యంలో హెచ్ఓడి డాక్టర్ ఇందిరా దేవి శిక్షణ మేరకు, డాక్టర్ సీనియర్ ఈ. ఎన్. టి వైద్య నిపుణులు డాక్టర్ వెంకటాచలం సమక్షంలో తాను చెవి ముక్కు గొంతు సమస్యలతో ఈఎన్ టి వైద్య విభాగానికి సందర్శించిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నాని వివరించారు. చెవుల సంరక్షణకు తీసుకోవల్సిన ఆరోగ్య జాగ్రత్తలను స్పష్టంగా తెలిపారు. చెవిలో నొప్పి లక్షణాలు కనిపించిన వెంటనే ఈ.ఎన్.టి వైద్య నిపుణులను సంప్రదించడమే శ్రేయస్కరం అన్నారు. డాక్టర్ల ద్వారానే చెవులను శుభ్రపరుచుకోని, డాక్టర్ల సలహా మేరకే మాత్రలు ఔషధాలు వాడాలని వివరించారు. ఎవరికి వారు తోచినట్లు చెవులలో పత్తి పుల్లలు, పెన్సిల్ తో చెవులలో తిప్పుకోవడం వంటివి చేయకూడదని సూచించారు. చెవులలో నూనె కానీ, ఎటువంటి ద్రావణం వేయకూడదు అని హితబోధ చేశారు. అత్యంత శబ్దం ఉన్న ప్రదేశంలో అధిక సమయం ఉండకూడదని సూచించారు. ఫోన్, ఇయర్ ఫోన్స్, గంటకు మించి వినియోగించకూడదని స్పష్టం చేశారు. వాల్యూమ్ స్థాయి సగటు కంటే తక్కువ ఉంచడమే శ్రేయస్కరమని పేర్కొన్నారు. అదేవిధంగా చిన్నపిల్లల చెవి ఇన్ఫెక్షన్ పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టంగా వివరించారు. వినికిడి లోపం ఉన్నవారు ఆడియో మెట్రి టెక్నీషియన్ ద్వారా వినికిడి లోపం పరీక్షలు చేసుకోవాలని కోరారు. ఆడియో మెట్రి టెక్నీషియన్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వెల్లడించారు.

# వెనకబడిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

- గోకవరం గ్రామంలో జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు కృషి

**గోకవరం, నవంబర్ 28 (నిఘా న్యూస్):** వెనకబడిన వర్గాల కోసం, అలు పెరగని పోరాటం చేసి వారి జీవితాల్లో వెలుగు నింపిన గొప్ప మహానేత జ్యోతిరావు పూలే అని విశ్వహిందూ దర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక సీఎండీ కేవస్ పీవీ లే అవుట్ లో జ్యోతిరావు పూలే వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహిచారు. ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇన్నేళ్లు గడిచిన జ్యోతిరావు పూలే నేటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆనాటి రోజుల్లోనే అంటరానితనం నిర్మూలన, మహిళల హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప మానవతవాదని కొనియాడారు. ఆయనతో పాటు అయన భార్య సావిత్రి పూలే కూడా పోరాటాలు చేయడం గొప్ప విషయమని అన్నారు. సమాజాన్ని ఎదుర్కొని ధైర్యంగా నిలబడి ఎలా పోరాటం చేయాలి అనేది జ్యోతిరావు పూలేని చూసి నేర్చుకోవాలని అన్నారు. సమాజ సేవకు, దళితుల అభ్యున్నతకు ఎన్నో పోరాటాలు చేసిన జ్యోతిరావు పూలే ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గోకవరం గ్రామంలో జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు, దళిత నాయకులతో కలిసి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం



దళిత నాయకుడు వరసాల ప్రసాద్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దళిత నాయకులు, యువకులను ఆహ్వానించి అందరి సమక్షంలో జ్యోతిరావు పూలే వర్ధంతిని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అంటరానితనం అనే భావన లేకుండా దళితులందరినీ తన సొంత మనుషుల్లాగా భావించే ఏకైక వ్యక్తి కంబాల శ్రీనివాసరావు మాత్రమేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, దళిత యువత నాయకులు పాల్గొన్నారు.

## బిసిల అభివృద్దే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి, నవంబర్ 28 (నిఘా న్యూస్):** మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా మ్యూజిక్ కాలేజీ సర్కిల్లో ఉన్న పూలే విగ్రహానికి గురువారం ఉదయం ఎమ్మెల్యేఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం పాటు పడిన గొప్ప వ్యక్తి పూలే అని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మా పూలే చివరి వరకు పోరాడారన్నారు.పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు.బీసీలను అన్ని విధాలా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో సిఎం



చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు పని చేస్తున్నారని ఆయన చెప్పారు. ఎన్టీఆర్ రాష్ట్ర రాజకీయాల్లోకి వచ్చాకే బీసీలు అభివృద్ధి చెందటం తో పాటు ఆత్మగౌరవం దక్కిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కినపల్లి లక్ష్మయ్య, కట్టమంచి చంద్రబాబు, మధు అచ్చారి,జనసేన నాయకులు ఆర్కాట్ కృష్ణప్రసాద్, నైనార్ శ్రీనివాసులు,మునస్వామి, రమేష్ నాయుడు,కొండా రాజ మోహన్, రమేష్, బెల్లంకొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మహిళల జిల్లా స్థాయి కబడ్డీ జట్టు ఎంపిక

## జిల్లా కబడ్డీ అసోసియేషన్ వెల్లడి



**కుత్బుల్లాపూర్, 28 నవంబర్ (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు శుక్రవారం సీనియర్ మహిళ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జట్టు ఎంపికలు కాసాని కబడ్డీ అకాడమీ బాచుపల్లి నందు జరుగుతాయని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ చంద్రహాస్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఎంపిక పోటీలలో పాల్గొనదలచిన వారు మహిళ కబడ్డీ క్రీడాకారులు -75 కేజీల లోపు బరువు ఉన్న వారు తమ ఆధార్ కార్డు తో హాజరు కావలెనని, వివరాలకు షకీల్ (మొబైల్ నెంబర్ 7396749998)ను సంప్రదించవచ్చన్నారు. ఎంపికైన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా జట్టు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో 7డిసెంబర్2024 నుండి 10డిసెంబర్ 2024 వరకు నిర్వహించే 71వ సీనియర్ మహిళా అంతర్ జిల్లా కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలలో జిల్లా మహిళా జట్టు పాల్గొంటుందని పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన మహిళ కబడ్డీ క్రీడాకారులు ఈ ఎంపిక పోటీలలో పాల్గొని తమ ప్రతిభ కనబరిచి, కబడ్డీ పోటీలలో సత్తా చాటి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

# చలికాలంలో మధుమేహం వ్యాధిగ్రస్తులు అప్రమత్తం

## జనరల్ మెడిసిన్ డాక్టర్ దేవి ప్రసాద్



**హైదరాబాద్, నవంబర్ 28 (నిఘా న్యూస్):** చలికాలంలో బీపీ సమస్య ఉన్నవారు, మధుమేహం ఉన్నవారు ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరి పాటించాలని జనరల్ మెడిసిన్ డాక్టర్ దేవి ప్రసాద్ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని అమీర్ పేట్ జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రావు ఫ్, ఆర్ ఎం ఓ డాక్టర్ వినాయక్ రావు ఆధ్వర్యంలో వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి సందర్శించిన ప్రజలకు తనతో పాటు వివిధ విభాగాల వైద్యనిపుణులు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని వివరించారు. బిపి, మధుమేహం వ్యాధిగ్రస్తులు ఆరోగ్య నియమావళి పాటిస్తూ, చలి తీవ్రతకు గురికాకుండా ప్రత్యేక ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం వహిస్తే గుండెపోటు వచ్చే ప్రమాదం ఉందని సూచించారు. వృద్ధులు, కిడ్నీ వ్యాధిగ్రస్తులు, ఆస్తమ వ్యాధిగ్రస్తులు ముందస్తు ఆరోగ్యం జాగ్రత్తలలో భాగంగా ఇన్ ఫ్లూంజా వ్యాక్సిన్ తీసుకోవాలని వెల్లడించారు. దీంతోపాటు వృద్ధులు వెచ్చని ప్రదేశంలో ఉండడానికి కృషి చేయాలన్నారు.


# ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేసిన నేతలు



**పెబ్బేరు, నవంబర్ 28 (నిఘా న్యూస్):** పేదలు అనారోగ్యంతో, ఆసుపత్రిలో చేరి ఆర్థికంగా నష్టపోవద్దని ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని అందజేయడం అభినందనీయమని మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు గౌని యుగంధర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డుకు చెందిన శ్వేతకు వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ద్వారా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు అయింది.అట్టి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితురాలికి వారి ఇంటికి వెళ్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అందజేశారు.కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు రాజేష్,శివకుమార్,మాజీ డైరెక్టర్ రాములు పాల్గొన్నారు.

# విద్యార్థుల భోజనంలో పరిశుభ్రతను పాటించాలి

## జిల్లా బీసీ సంక్షేమ అధికారి అబ్దుల్ ఖలీల్



**మద్దూర్, నవంబర్ 28 (నిఘా న్యూస్):** హాస్టల్లో నివసించే విద్యార్థినీలకు శుభ్రమైన ఆహారం వండి పెట్టాలని జిల్లా బీసీ సంక్షేమ అధికారి అబ్దుల్ ఖలీల్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా మద్దూర్ మండల కేంద్రంలోని వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహాన్ని అధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బియ్యం పరిశీలించి ఎలాంటి పురుగులు లేకుండా చూసుకొని భోజనం తయారు చేయాలన్నారు. అలాగే కూరగాయలు ఇతర సరుకులు నాణ్యవంతమైనవి వాడాలని, వంట పాత్రలు త్రాగునీరు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హాస్టల్లో ఏదైనా ఇబ్బంది కలిగితే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ జ్యోతి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వనపర్తిలో పూలే వర్ధంతి వేడుకలు




**పెబ్బేరు, నవంబర్ 28 (నిఘా న్యూస్):** సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి,వారి విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది మహాత్మా జ్యోతిబా పూలే అని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు.పూలే వర్ధంతి సందర్భంగా వనపర్తి క్యాంపు కార్యాలయంలో ఆయాన పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,మున్సిపల్ చైర్మన్ మహేష్,జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత, మాజీ జిల్లా మహిళా అధ్యక్షురాలు ధనలక్ష్మి, వికలాంగుల జిల్లా అధ్యక్షులు గంజాయి రమేష్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ పాతనాటి కృష్ణయ్య, వనపర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్లు,జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా సమన్వయకర్త నందిమల్ల చంద్రమౌళి, మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీపిలు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, మైనార్టీ నాయకులు, ఆయా మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ధర్మారంలో పూలే వర్ధంతి వేడుకలు



**ధర్మపురి, నవంబర్ 28 (నిఘా న్యూస్):** ధర్మారం మండలం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సాగంటి కొండయ్య ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మహాత్మాజ్యోతి రావ్ పూలే 134 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మ స్వామి,మండల అధ్యక్షులు సాగంటి కొండయ్యలు మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు, అణగారిన వర్గాల ఆశా జ్యోతి మహాత్మ జ్యోతిరావ్ పూలే అని అన్నారు. ప్రజల సమక్షంలోనే జ్యోతిరావు పూలేకు మహాత్మా అనే బిరుదు సత్కారం పొందారన్నారు. బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మందపల్లి సత్యం,నార రమేష్,జంగ గట్టయ్య ,మంచర్ల లచ్చయ్య, పోతురాజుల తిరుపతి,అర్ధవెల్లి అంజయ్య,కొండ తిరుపతి, ఎనుగంటి గంగయ్య,కంసాని ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కు నివాళులర్పించిన బిజెపి నేతలు



**వరంగల్, న వంబర్ 28 (నిఘా న్యూస్):** వరంగల్ కు చెందిన సీనియర్ జర్నలిస్టు ఆడేపు సాగర్ అనారో గ్యంతో మృతి చెందడం బాధాక రమని, ఆయన మరణం తీరని లోటని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. గత కొద్ది రోజులుగా ఎంజీఎంలో చికిత్స పొందుతున్న జర్నలిస్టు ఆడేపు సాగర్ గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆయన ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరమర్శించారు. ఆయనతో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

# పూలే కుటుంబానికి మంత్రి నివాళులు

## కురబ కురుమ కురువ సంఘం

**తిరుపతి, నవంబర్ 28 (నిఘా న్యూస్):** జ్యోతిరావు పూలే చిత్రపటానికి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి సునీత చేత కురబ కురుమ కురువ సంఘం ఆధ్వర్యంలో హెూమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.గురువారం తిరుపతిలోని ఓ ప్రైవేటు హెూటల్లో ఉన్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి సునీతను కురబ కురుమ కురువ సంఘం సంఘం నాయకులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగత శుభాకాంక్షలు తెలిపి అనంతరం జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూమాలలు వేసి ఘన నివాళు లర్పించారు, అనంతరం ఆ సంఘం నాయకులు తిరుమలలో కనకపీఠం ఏర్పాటు చేయాలని మంత్రికి విన్నవించారు జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా సమాజానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని అలాగే ఆయన అడుగుజాడలలో నడవాలని సూచించారు తిరుపతిలో కనకదాసు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు తమ వంతు కృషి చేయాలని మంత్రిని కోరారు ఈ కార్యక్రమంలో మంగిరెడ్డి, పోతయ్య, రమేష్, రవి, తదితర సంఘం నాయకులు ఆటో డ్రైవర్లు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థి ఫీజు కట్టిన ఎమ్మెల్యే



ధర్మపురి, నవంబర్ 28 (నిఘా న్యూస్): నియోజకవర్గంలోని ధర్మారం మండలం రామయ్యపల్లి గ్రామానికి చెందిన భూత గడ్డ నరసింహులు-భాగ్యలక్ష్మి దంపతులు ఇద్దరు పిల్లలు నిరుపేద వ్యవసాయ కూలీలుగా జీవనం కొనసాగిస్తున్నారు.వారి కుమార్తె సింధుజ కు హైదరాబాదులోని యశోద ఫిజియోథెరపీ కాలేజీలో ఫిజియోథెరపీ డాక్టర్ గా అడ్మిషన్ వచ్చినది.వారి కుటుంభ ఆర్థికపరిస్థితి లేకపోవడంతో ఫీజు కట్టలేని పరిస్థితిలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ ను కలిసి వారి పరిస్థితిని అర్థం చేసుకొని డబ్బులు లేవు అనే కారణంతో తన నియోజకవర్గంలో ఏ విద్యార్థి చదువుకు దూరం కావద్దని ఆ కుటుంబాన్ని ఆదుకొని కాలేజీలో ఫీజు కట్టినారు. ఈ సందర్భంలో సింధుజ వాళ్ళ తల్లి భాగ్యలక్ష్మి ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ అన్న లేకపోతే మా బిడ్డ చదువుకు దూరం అయ్యేదని మా కుటుంబాన్ని మా బిడ్డ చదువును నిలబెట్టిన లక్ష్మణ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అన్నకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలిపారు.

## బడుగుల అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి పూలే



ప్రొద్దుటూరు, నవంబర్ 28 (నిఘా న్యూస్): బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని టిడిపి బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ అన్నారు. గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా ఆయన ఘనంగా గురువారం తన కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయన కొనియాడారు. జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా బీసీ కులాల అభివృద్ధికి ఐకమత్యంగా కృషి చేయాల్సిన అవసరం మనపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ కోశాధికారి రామచంద్ర రాజు, కత్తి విజయకుమార్. బీసీ పుల్లయ్య. వివి రాజు, నల్లం రవిశంకర్, శంకర్ రాజు, విజయ కుమార్, ఏసునాథ్ రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపస్ సెలక్షన్ లో.. ఎస్సారైటీ విద్యార్థులకు ఉద్యోగాలు



ప్రొద్దుటూరు, నవంబర్ 28 (నిఘా న్యూస్): మండలంలోని లింగాపురం లో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల బి.టెక్ ఫైనలియర్ విద్యార్థులకు గురువారం చెన్నైకి చెందిన వర్క్హహాల్ సోలుషన్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఏఐ ఇంజనీర్ -3 సాఫ్ట్వేర్ ఇంజనీర్స్ 12, మొత్తం 15 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉద్యోగ నియామక పత్రాలను పొందారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. వీరిలో ఈఈఈ నందు సుప్రియ, సుమంత్, మాలిక్ బాషా, ఈసిఈ లో సురేష్, రాజేశ్వర్ రెడ్డి, సీఎస్ఈ నందు శిరీష, మధు, కార్తీక్, ఉదయ్, మహేష్, ముఖేష్, గణేష్, గోవర్ధన్ యాదవ్, సమార్పిన్, అంజలి, అన్న లు ఎంపికయ్యారని వివరించారు. కాగా ఎంపికైన వీరందరికి ఏడాదికి 3 నుండి 4 లక్షల వేతనం ఇవ్వబడుతుందని టిపిఓ సునీల్ తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాడెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.వెంకటేశ్వర రెడ్డి, హెవోడీలు అభినందించారు.

## గోకవరంలో నాలుగు కేజీల గంజాయి స్వాధీనం



గోకవరం, నవంబర్ 28 (నిఘా న్యూస్): గోకవరం ఇండియన్ పెట్రోలు బంక్ సమీపంలో అడ్డతీగల గ్రామానికి చెందిన మోతుకురి తిరుపతిరావు అనే వ్యక్తి హొండా వాహనంలో నాలుగు కేజీల గంజాయి తరలిస్తుండా పట్టుకుని, వాహనాన్ని, గంజాయిని స్వాధీనం చేసుకుని నిందుతిడి పై కేసు నమోదు చేశామని గోకవరం పోలీసులు తెలిపారు.

## పిహెచ్ సి లలో మెరుగైన సేవలు అందించాలి

### జిల్లా కలెక్టరు ప్రశాంతి



కోరుకొండ, నవంబర్ 28 (నిఘా న్యూస్): ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకి మెరుగైన సేవలు, చికిత్సా విధానాలు అందుబాటులో ఉండేలా క్షేత్ర స్థాయి సిబ్బంది పని తీరు ఉండాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. గురువారం స్థానిక పి హెచ్ సి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రికి వైద్య సేవలు నిమిత్తం వొచ్చిన వారితో సంభాషించి వివరాలు తెలుసుకోవడం జరిగింది. పి హెచ్ సి లో ఏ ఎన్ ఎం లు ఎందుకు ఉన్నారో అడిగి తెలుసుకోవడం తో పాటు, వారు సేవలు అందించే గ్రామాల వివరాలు, అక్కడ ఎంత మంది గర్భిణీలు బాలింతలు ఉన్నారు, వారి అంద చేస్తున్న వైద్య అనుబంధ సేవల వివరాలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లడుతూ ప్రభుత్వాలు ప్రజలకు మెరుగైన చికిత్స అందించడం కోసం తగిన మౌలిక వసతులు కల్పించడంతో పాటు పరికరాలను కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

# డైవర్షన్ పాలిటిక్స్ కే.చంద్రబాబు ప్రాధాన్యత

### మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, నవంబర్ 28 (నిఘాన్యూస్): గత ఆరు నెలల కాలంలో కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ కే ప్రాధాన్యత ఇస్తుందని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు. గురువారం వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ఆరు నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజా సంక్షేమం, పరిపాలనలో మేనిఫెస్టో అమలు, అభివృద్ధి మరిచి కేవలం జగన్ పై విమర్శలు చేస్తూ ఎక్కడ ఏ చిన్న చర్య జరిగినా జగన్ కు దానితో ఆపాదిస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని వివరించారు. చంద్రబాబు నాయుడు ఆరోపణలకు వత్తాసుగా ఎల్లో మీడియా, ఏపీసిసి ఛైర్ పర్సన్ వైఎస్ షర్మిల ఆరోపణలకు ఊతం. ఇస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వం అదానీతో సోలార్ పవర్ విషయమై ఒప్పందం చేసుకుని, రాష్ట్రాలు కూడా విద్యుత్ కొనుగోలు చేయాలని తెలిపితే పలు రకాల నివేదికలు, అధ్యయనాల అనంతరం జగన్ మోహన్ రెడ్డి ఆ ఒప్పందానికి మద్దతు తెలిపారని వివరించారు. అంతేకానీ అదానీకి జగన్ కు సంబంధం ఏమీ లేదని స్పష్టం చేశారు. షర్మిల రాజకీయాలను వ్యక్తిగతంగా ఆపాదించి జగన్ పై బురద జల్లుతున్నారని విమర్శించారు. జగన్ షర్మిలకు ఆస్తి ఇస్తే ఆమె విమర్శలు మానుకుంటారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాలను అణిచివేసే చట్టాలు తేవడం మాని, ప్రతిపక్షాలు హర్షించేలా పాలన చేయాలని సూచించారు. ప్రజలు నిజానిజాలు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ భీముని పల్లె లక్ష్మిదేవి, కౌన్సిలర్లు గుర్రం లావణ్య, గరిశపాటి లక్ష్మిదేవి, మన్నె సత్యం, నాగేంద్ర, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, సుబ్బారెడ్డి, నాయకులు ఓబుళరెడ్డి, భీమునిపల్లె నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే మధ్యాహ్న భోజనం



కంటోన్మెంట్, నవంబర్ 28 (నిఘా న్యూస్): కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ సిఖ్‌విలేజ్ మడ్‌ఫోర్డ్ లోని ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేశారు. టీచర్లు సమయానికి వస్తున్నారా అని రిజిస్టర్ చెక్ చేశారు. అక్కడ విద్యార్థులు, సిబ్బందితో ఆయన మాట్లాడారు. స్కూల్ పరిసరాలు మొత్తం తిరిగి పరిస్థితులు తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత ఎలా ఉందో తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాలలో విద్యార్థులతో పాటు టీచర్లు, సిబ్బంది కూడా మధ్యాహ్న భోజనం చేయాలని తద్వారా నాణ్యత ఎలా ఉందో తెలుస్తుందని, విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా భరోసా కలుగుతుందని అభిప్రాయపడ్డారు. పాఠశాలలో ఎలాంటి సమస్య ఉన్న తనకు ఫోన్ చేయమని విద్యార్థులకు ఎమ్మెల్యే తన ఫోన్ నెంబర్ కూడా ఇచ్చారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి స్కూల్ లో ఉన్న పరిస్థితులను వివరించారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, విద్యాసంస్థలలో, ఆసుపత్రులలో బయోమెట్రిక్ విధానం ఏర్పాటు చేస్తే ఇంకా మెరుగైన ఫలితాలు ఉంటాయని, సిబ్బంది బాధ్యతాయుతంగా ఉంటారని కలెక్టర్ కి వివరించారు. ఇకముందు కూడా నియోజకవర్గంలోని ప్రభుత్వ సంస్థలలో తరుచుగా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు చేస్తానని ఎలాంటి నిర్లక్ష్యం కనబడినా ఊరుకునేది లేదని అన్నారు.

## మాజీ సైనికుల కోసం.. కార్యాలయం ఏర్పాటు చేయాలి

### ఎమ్మెల్యే వరద రాజులరెడ్డికి వినతిపత్రం



ప్రొద్దుటూరు, నవంబర్ 28 (నిఘా న్యూస్): ప్రొద్దుటూరులో మాజీ సైనికుల కోసం కార్యాలయం, సర్కిల్ ఏర్పాటు చేయాలని ప్రొద్దుటూరు డివిజన్ మాజీ సైనికులు, వీర మహిళల అసోసియేషన్ అధ్యక్షులు బాల వీరారెడ్డి కోరారు. గురువారం ఆయన ఈ విషయమై ప్రొద్దుటూరు డివిజన్ మాజీ సైనికులు, వీర మహిళలతో కలిసి స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఎమ్మెల్యే వరద రాజులరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ సైనిక సంఘానికి ఒక ఆఫీసు ఉంటే, మన మాజీ సైనికులకు, వీర నారిమణులకు పెన్షన్ సమస్యలు గాని, డాక్యుమెంటేషన్ సమస్యలు కాని త్వరిగతిన పరిష్కరించుకోవడానికి వీలు పడుతుందని, కావున ప్రొద్దుటూరు పట్టణంలో ఒక అమర్ జవాన్ సర్కిల్ ఉంటే అనునిత్యము దేశ రక్షణలో పాలుపంచుకొంటూ వీర మరణం పొందిన అమర్ జవాన్లను స్మరించుకొనుటకు వీలు పడుతుందని వివరించారు. మన పెద్దలు స్వాతంత్ర సమర యోధులు ఎన్నో త్యాగాలు బలిదానాలు చేసి సంపాదించిన స్వాతంత్రాన్ని శాశ్వతంగా నిలుపుకోవడానికి మళ్లి పరదేశస్తుల పాలనలోనికి పోకుండా నిలుపుకోవడానికిభారత ప్రభుత్వము బలమైన, ఆర్మీ, నేవి, ఎయిర్ ఫోర్స్ ఏర్పాటు చేయడము జరిగిందని, మన సైనికులు, ఎండనక, వానసక, చలిఅనక అనునిత్యము దేశ రక్షణ కోసం కుటుంబానికి, పుట్టిన ఊరికి దూరంగా ఉండి 24 గంటలు సేవలు అందిస్తూ అవసరము అయినప్పుడు ప్రాణ త్యాగము చేస్తున్నారని, అలాంటి వీర మరణము పొందిన సైనికులకు నివాళులు అర్పించడానికి అమర్ జవాన్ సర్కిల్ ఉంటే చాలా బాగా ఉంటుంది. అలాగే ఎన్నో కష్టాలు పడి సర్వీసు చేసి పదవి విరమణ పొందిన మాజీ సైనికులకు వీర నారీమణులకు ఇంటి స్థలం ఇప్పించాలని కోరారు.

## కంది పంటపై రైతులకు అవగాహన సదస్సు

### ఏడి.ఏ.హనుమంతరావు




బెల్లంకొండ, నవంబర్ 28 (నిఘా న్యూస్): మండలంలోని కందిలో మేలైన యాజమాన్య పద్ధతుల పొలంబడి(గ్యాప్ పొలంబడి ఇండ్ గ్యాప్ సర్టిఫికేషన్) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పొలంబడి రైతుల కంది పంట పొలాలను వి.హనుమంతరావు సహాయ వ్యవసాయ సంచాలకులు (రె), క్రోసూరు వారు సందర్శించడం అయినది. కంది పూ మొగ్గ, పూత, పిందెలు దశలలో ఉన్నది. కంది లో అక్కడక్కడ మారుక ఆకు చుట్టు పురుగు ఆశించి ఆకులు, పూమొగ్గలను చుట్టి పంట నష్టం కలుగ జేయుచున్నట్లు అక్కడ శనగపచ్చ పురుగు ఒకటి 2వ దశ ల లార్వాలు కంది పిందెలకు రంద్రాలు వేస్తున్నట్లు గమనించడం అయినది పురుగు ఉధృతిని బట్టి ఇండోక్స కార్బ్ 90-100 మి.లీ లేదా ఇమామేక్టిన్ బెంజాయట్ 100 గ్రాములు ఎకరాకు చొప్పున లేదా క్లోరంత్రానిలిప్రోలు 60 మి.లీ ఎకరాకు చొప్పున మందు ద్రావనం పైరు మొత్తం కలిసేలా చేసి పిచికారి చేయాలని బెట్ట పరిస్థితులు తట్టుకొనుటకు 13-0-45 ఎకరాకు ఒక కె జి చొప్పున పైపాటుగా పిచికారి చేయాలని, కంది మొగ్గ దశలో ఉండగానే వేపనూనె 1500 పి పి ఎం ఎకరాకు లీటర్ చొప్పున పైపాటుగా పిచికారి చేయుట వలన వివిధ రకాల చీడల తల్లి రెక్కల పురుగులు పంటపై వాలకుండా, గుడ్డు దశలు, లార్వా దశలు వృద్ధి చెందకుండా పంటను కాపాడుకోవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి డి.క్రిష్ణయ్య, బహుళ ప్రయోజన విస్తరణ అధికారి శ్యాంప్రకాష్ గ్రామ రైతులు సుధీర్, పున్నారావు, పాపయ్య, కరీముల్లా, సుభాని తదితరులు పాల్గొన్నారు.

## పులి కుటుంబానికి మంత్రిజ్ నివాళులు

### సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి సునీత

### కురబ కురుమ కురువ సంఘం



తిరుపతి, నవంబర్ 28 (నిఘా న్యూస్): జ్యోతిరావు పూలే చిత్రపటానికి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి సునీత చేత కురబ కురుమ కురువ సంఘం ఆధ్వర్యంలో హొమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గురువారం తిరుపతిలోని ఓ ప్రైవేటు హొటల్లో ఉన్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి సునీతను కురబ కురుమ కురువ సంఘం సంఘం నాయకులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగత శుభాకాంక్షలు తెలిపి అనంతరం జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆ సంఘం నాయకులు తిరుమలలో కనకపీఠం ఏర్పాటు చేయాలని మంత్రికి విన్నవించారు జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా సమాజానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని అలాగే ఆయన అడుగుజాడలలో నడవాలని సూచించారు తిరుపతిలో కనకదాసు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు తమ వంతు కృషి చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో మంగిరెడ్డి, పోతయ్య, రమేష్, రవి, తదితర సంఘం నాయకులు ఆటో డ్రైవర్లు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మధిరలో ఇసుక తోలకాల నిలిపివేత

- కుదేలవుతున్న భవన నిర్మాణ కార్మిక రంగం
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు



మధిర, నవంబర్ 28 (నిఘా న్యూస్): డైలీ పనిచేసుకునే కార్మికుల పొట్ట కొట్టాలని చూస్తే ఊరుకునేది లేదని సిపిఐ జిల్లా కార్యవర్గం సభ్యులు బెజవాడ రవిబాబు హెచ్చరించారు. పట్టణంలో భవన నిర్మాణ రంగంపై ఆధారపడి వందలాది మంది కార్మికులు పనిచేస్తూ వారి కుటుంబాలను పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నారని.ప్రతి నిర్మాణంలో కావాల్సింది ప్రధానంగా ఇసుక,అటువంటి ఇసుకను అధికారులు ఆపివేయడంతో నిర్మాణరంగం తీవ్ర సంక్షోభం ఎదుర్కోవడమే కాకుండా ఈ రంగం మీదనే ఆధారపడి పనిచేసుకొనే కుటుంబాలు వీధినపడాల్సిన పరిస్థితి వచ్చిందని బెజవాడ రవి బాబు ఆవేదన వ్యక్తం చేశారు.మధిర పట్టణం వైరా నదిలో పుష్కలంగా ఇసుక లభ్యత ఉన్నా స్థానిక అధికారులు మాత్రం ఆమాత్యుల సూచన పేరుతోనో లేకపోతే పెద్ద బాసుల ఆదేశాల పేరుతోనో ఈ మధ్యన మధిరలో ఇసుక తోలకాలను నిలుపుదల చేయడం వల్ల ఇసుక దొరకకుండా చేస్తూ రోజు కూలీలుగా ఉన్న నిరుపేదలైన భవన నిర్మాణ కార్మికుల పొట్ట కొడుతున్నారని, మధిరలో నిర్మాణరంగం ఆగిపోతే దీనిపైన ఆధారపడిన వందలాది కుటుంబాలు రోడ్డున పడితే ఆదుకునేది ఎవరన్నారు. నిర్మాణరంగంలో ఉన్న వారు ఉపాధి కోల్పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాగే కొత్తగా ఇల్లు నిర్మించుకునేవారు ఇసుక నిలుపుదలతో నిర్మాణాలు ఆగిపోయి ఇబ్బంది పడుతున్నారన్నారు.ఈ నెలాఖరు వరకూ ఇసుక మీద నిర్బంధం తొలగించకుంటే భవన నిర్మాణ కార్మికులతో కలిసి ఆందోళనకు పిలుపు నివ్వాల్సి వస్తుందని అయన హెచ్చరించారు.

## జనవాణిలో ఫిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే



తిరుపతి, నవంబర్ 28 (నిఘా న్యూస్): మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం జరిగిన జనవాణి కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను ఆరణి శ్రీనివాసులు స్వీకరించారు. వినతులను స్వీకరించడమే కాకుండా సంబంధిత అధికారులకు ఫోన్ చేసి ఆ సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. శుక్రవారం కూడా జనవాణికార్యక్రమంలోఎమ్మెల్యేఆరణిశ్రీనివాసులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, నగర అధ్యక్షులు రాజారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన, న్యాయవాది గాలి శ్రీనివాసులు, నైనార్ శ్రీనివాస్, రాయల వంశీ, బాబ్జీ, సునీల్ చక్రవర్తి, సాని శ్రీనివాస్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు తమ్ముళ్ళ పాదయాత్ర



అశ్వారావుపేట, నవంబర్ 28 (నిఘా న్యూస్): ఏపీ సీఎంగా మరోసారి బాధ్యతలు స్వీకరిస్తే భద్రాచలం రామయ్యను పాదయాత్రగా వచ్చి దర్శించుకుంటానని మొక్కుకున్న గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ 69వ వార్డ్ కౌన్సిలర్ కాకి గోవిందరెడ్డి తన 20 మంది అనుచరులతో ఈనెల 20న పాదయాత్ర ప్రారంభించి, గురువారం సాయంత్రం తెలంగాణా రాష్ట్రంలోనికి ప్రవేశించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట తెలుగుదేశం పార్టీ నాయకులు కాకి గోవిందరెడ్డి బృందానికి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాకి గోవిందరెడ్డి మాట్లాడుతూ గత ఏడాది అప్పటి ఏపీ మాజీ సీఎం గా ఉన్న చంద్రబాబు నాయుడును రాజకీయ కుట్రతో అకారణంగా నిందలు మోపుతూ ఆనాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జైలుకు పంపిన కారణంగా చంద్రబాబు విడుదలై మరోసారి ముఖ్యమంత్రిగా గెలిస్తే భద్రాచలం పాదయాత్రగా వస్తానని మొక్కుకున్నానని ఏపీ ప్రజల ఆశీస్సులతో నాలుగోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించడంతో తాను పాదయాత్ర చేస్తూ మొక్కులు చెల్లించేందుకు వెళుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలేకు నివాళులు అర్పించిన



రంగశాయిపేట, నవంబర్ 28 (నిఘా న్యూస్): వరంగల్ జిల్లా ఖిల వరంగల్ మండలం, శంభునిపేట, రంగశాయిపేట జంక్షన్ లో గురువారం మహాత్మ పూలే 134 వ జయంతి సందర్భంగా అఖిల భారత మహాత్మ జ్యోతి రావు పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కేడల ప్రసాద్ వివిధ ప్రజా సంఘాల నాయకులు హాజరై పూలే, సావిత్రిబాయి పూలే చిత్ర పటాలకు పూల మాల వేసిన అనంతరం వారు మాట్లాడుతూ మహాత్ములకు నివాళులు అర్పించడం అంటే జ్ఞానం వైపు ప్రయానించడమే అని, దేశంలోనే మొట్ట మొదటి మహిళా పాఠశాల స్థాపించి పూలే దంపతులు షేక్ ఫాతిమా సహాయంతో సమాజంలోని రుగ్మతలను తొలగించి సంస్కరించారని అన్నారు. ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ సలీం మాట్లాడుతూ భారత దేశంలోని అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించడంతో పాటు యువతకు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి యువత కు జీవనోపాధి కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గద్దల కుమార స్వామి, ప్రముఖ గాయకులు లింగాల ఇమ్మానియల్, సీ పీ యూ ఎస్ ఐ పార్టీ కార్యదర్శి గడ్డం శరత్, సీ పీ యూ ఎస్ ఐ (దళిత బహుజన శ్రామిక విముక్తి) దామెర మొగిలి, పిట్టల రాజమౌళి, ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మేకల సుమన్, డి ఎస్పీ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు మంద రమేష్, కలకోట్ల కుమారస్వామి, కళాకారుడు వల్లందాస్ ఏలీయా, గద్దల దయాకర్, కంజర్ల ఏసోబు, సామాజిక కార్యకర్త డాక్టర్ బాస నరహరి తదితరులు పాల్గొన్నారు.



మాతృవియోగం పొందిన రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబును కరీంనగర్ లోని ఆయన నివాసంలో కలిసి పరామర్శించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య తదితరులు.
– మల్కాజిగిరి, నవంబర్ 28 (నిఘా న్యూస్):

## నేడు మమత ఆసుపత్రికి పోటు భౌతిక దేహం

**11గంటలకు పోటు ప్రసాద్**

**అంతిమ యాత్ర ప్రారంభం : సంతాప సభ**



**ఖమ్మం, నవంబర్ 28(నిఘా న్యూస్):** దివంగత సిపిఐ నేత, కమ్యూనిస్టు పార్టీ ఖమ్మంజిల్లా ఉద్యమ సారధి పోటు ప్రసాద్ సంతాప సభ శుక్రవారం ఉదయం 9.30 గంటలకు సిపిఐ కార్యాలయంలో జరుగుతుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు ప్రసాద్ మృతదేహాన్ని పార్టీ కార్యాలయంలో ప్రజల సందర్శనార్థం ఉంచుతారని సురేష్ తెలిపారు. సంతాప సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సహ సిపిఐ రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ రాజకీయ పక్షాల నేతలు పాల్గొంటారన్నారు. 11 గంటలకు పార్టీ కార్యాలయం నుంచి అంతిమ యాత్ర ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. సిపిఐ కార్యాలయం నుండి బైపాస్ రోడ్డు ఎన్టీఆర్ సర్కిల్, ఐటీ హబ్ సెంటర్,మమత రోడ్డు మీదుగా అంతిమ యాత్ర మమత ఆసుపత్రికి చేరుకుంటుందని సురేష్ తెలిపారు. ప్రసాద్ మృతదేహాన్ని కుటుంబ సభ్యులు వైద్య పరీక్షల నిమిత్తం మమత ఆసుపత్రికి బహూకరించారన్నారు. కమ్యూనిస్టు శ్రేణులు, ప్రసాద్ అభిమానులు పాల్గొని ప్రసాద్ కు కడసారి నివాళులర్పించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఇర్రిపాకలో జ్యోతిర్లింగాలు దర్శించుకున్న జగద్గురు

**ఘన స్వాగతం పలికిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ దంపతులు**



**గోకవరం, నవంబర్ 28 (నిఘా న్యూస్):** జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో గురువారం శృంగేరి పీఠాధిపతులు జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధిశేఖర భారతీ స్వామి వారుభ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానం నందు ఏర్పాటు చేసిన ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకుని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కోటి పార్థివలింగాలతో మహా రుద్రాభిషేకం జరిగిన ప్రదేశాన్ని కూడా సందర్శించారు. ఈ సందర్భంగా మహా స్వామివారికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు వారి కుటుంబ సభ్యులు భక్తులతో కలిసి ఘన స్వాగతం అందించారు. అనంతరం ఈ దేవాలయం విశిష్టత గురించి తెలియజేసి వారి కుటుంబం దేశంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగాల వద్దకు వెళ్లి అక్కడే అభిషేకించి తీసుకొచ్చిన లింగాలను ఇక్కడ ప్రతిష్టించామని మొన్న వచ్చిన ఏలేరు భారీ వరదలకు కూడా ఎక్కడ చెక్కు చెదరకుండా జ్యోతిర్లింగాలు నిలబడ్డాయని భగవత్ సంకల్పంతోనే జరిగిందని స్వామీజీకి ఎమ్మెల్యే జ్యోతులు నెహ్రూ వివరించారు. భక్తుల సహకారంతో కోటి పార్థివలింగ మహా రుద్రాభిషేకం నిర్వహించామని ఇక్కడే కోటి లింగాలతో మహా లింగం ఏర్పాటు చేస్తున్నామని స్వామీజీతో జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొన్నారు.

# తప్పుడు రాతలు రాస్తే దేహశుద్ధి తప్పదు

- **ప్రజల కోసం ఉద్యమాలు చేసే వారిపై తప్పుడు ప్రచారాలు చేస్తే తిరగబడతాం**
- **వెలుగుమట్ల వినోబా (నవోదయ) కాలనీవాసుల హెచ్చరిక**

**ఖమ్మం, నవంబర్ 28(నిఘా న్యూస్):** పేద ప్రజలకు అండగా నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న వారిపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేదే లేదని వెలుగుమట్ల వినోబా (నవోదయ) కాలనీవాసులు హెచ్చరించారు. గురువారం వినోబా కాలనీ వాసులు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈనెల 8వ తేదీ నుండి నాలుగైదు రోజులు వరుస కథనాలతో గుర్తింపు లేని ఓ పత్రికలో ఒక విలేకరి రియల్ ఎస్టేట్ వాళ్లతో కుమ్మక్కై వాళ్ళు ఇచ్చిన డబ్బులు తీసుకొని పేదల ఇళ్ల స్థలాల కోసం వినోభా(నవోదయ)కాలనీ పేదల వద్ద నుండి నాయకులు కోట్ల రూపాయలు దండుకుంటున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తూ గుర్తింపు లేని పత్రికలో ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న కమ్యూనిస్టు పార్టీ నాయకులపై తప్పుడు రాతలు రాశి సోషల్ మీడియాలో ప్రచారం చేశారు దీనిపై వారు తీవ్రంగా మండిపడ్డారు. కమ్యూనిస్టుల పోరాటాలతో అనేక ప్రజా సమస్యలు పరిష్కారమయ్యారని వినోబా కాలనీ సమస్య కూడా త్వరలోనే పరిష్కారం అవుతుందన్నారు. మా పక్షాన పోరాడుతున్న కమ్యూనిస్టులపై తప్పుడు ఆరోపణలు చేస్తే పేదలమైన మేము తిరగబడే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. వెలుగుమట్ల(వినోభా నవోదయ) కాలనీ)లో నివసిస్తున్న ప్రజలు మంచినీరు, కరెంట్ అంతర్గత రహదారులు మొదలైన సమస్యలను పరిష్కారం కోసం చాలా కాలంగా కాలనీవాసులు కమ్యూనిస్టులతో కలిసి పోరాటం చేస్తున్నామన్నారు. భూదాన్ భూముల్లో నివాస హక్కులు పొంది ఇల్లు కట్టుకుని నివసిస్థున్న ప్రజలకు కనీస వసతులు కల్పించాలని హైకోర్టు కూడా ఉత్తర్వులిచ్చింది. అయితే, సమస్యలు పరిష్కారం కావడం లేదు. అందుకే వారు నిరంతరం పోరాటం చేయాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండా లింగయ్య,గ్రామీణ పేదల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ తాళ్లూరి కృష్ణ, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా సభ్యులు కొప్పెర వెంకన్న,సభ్యులు రాములు, మాధవరావు, గంగమ్మ, సోమయ్య,లింగమూర్తి, శ్రీనివాస్,పిచ్చమ్మ, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.



# అంబర్ పేటలో ఘనంగా పూలే వర్ధంతి

**హాజరైన దీపా దాస్ మున్షి, మహేష్ కుమార్ గౌడ్, విహెచ్**



**అంబర్‌పేట, నవంబర్ 28 (నిఘా న్యూస్):** మహాత్మా జ్యోతిబా పూలే 135వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం అంబర్ పేట అలీ కేఫ్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. మాజీ రాజ్యసభ సభ్యుడు వి. హనుమంతరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్, సిడబ్ల్యుసి మెంబర్ దీపా దాస్ మున్షి, ఖైరతాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడు అంబర్ పేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ రోహిన్ రెడ్డి, తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయిలు ముఖ్య అతిథులుగా పాల్గొని చౌరస్తాలోని జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో దీపాదాస్ మున్షి మాట్లాడుతూ సమాజంలో కుల వివక్ష అంటరానితనం వంటి అనర్థాలను నిర్మూలించడానికి అహర్నిశం కృషి చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు ఫూలే అని కొనియాడారు. పూలే ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ముందుకు సాగుతూ వెనుకబడిన, బడుగు, బలహీన వర్గాలకు హక్కులు కల్పించడానికి కృషి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కులగణన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. పూలే ఆశయాలను ప్రధాని మోడీ, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, కేటీఆర్ లు విస్మరించి బడుగు బలహీనవర్గాలకు తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు . అలాగే మహిళలకు విద్యావకాశాలు అందించడంలో పూలే చేసిన కృషి అపూర్వమైనదనీ కొనియాడారు. ఆయన ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని, ప్రతి ఒక్కరు సమానత్వం, న్యాయం కోసం కృషి చేయాలని కోరారు. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పూలే ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో ప్రతి పేదవాడికి అభివృద్ధి ఫలాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని పేర్కొన్నారు. బిఆర్ఎస్ 10 ఏళ్లలో చేయని అభివృద్ధిని కేవలం ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని తెలిపారు సమాజం పేద ప్రజల సంక్షేమం కోసం బ్రిటిష్ పరిపాలనలో పోరాడిన మహనీయులు జ్యోతిరావు పూలే, ఆయన భార్య సావిత్రిబాయి అని కొనియాడారు. మహిళలు చదువుకునేందుకు విద్యా సంస్థలు ఏర్పాటు కోసం విశేషంగా కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శులు ఆర్.లక్ష్మణ్ యాదవ్, బొల్లు కిషన్, కార్యదర్శులు లక్పతి యాదగిరి గౌడ శంభుల శ్రీకాంత్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు పులి జగన్,పుల్ల నారాయణస్వామి, దిడ్డి రాంబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, రామ్మోహన్ రావు,గడ్డం శ్రీధర్ గౌడ్,కోటం అనిల్, రావుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రమాణాలు చేసి.. అబద్ధాలు చెప్పడం రాచమల్లుకే చెల్లుతుంది




**ప్రొద్దుటూరు, నవంబర్ 28 (నిఘా న్యూస్):** ప్రమాణాలు చేసి అసత్యాలు చెప్పడం మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి అలవాటేనని మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, టిడిపి నాయకులు కుతుబుద్దీన్, పగిడాల దస్తగిరి ఆరోపించారు. గురువారం టిడిపి కార్యాలయంలో వారు మాట్లాడుతూ కడపలో ఒక టెండర్ విషయమై టిడిపి నాయకులు వైసిపి నాయకులపై దాడులు చేశారని ఆరోపించారని, మరి ఈ విషయంలో అధికారులు కానీ, వైసిపి నాయకులు కానీ ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. అదేవిధంగా వైసిపి వారే 50 కార్లలో వెళ్లి దౌర్జన్యం చేస్తే తమ వారిపై ఆబండాలు వేయడం అవివేకమన్నారు. గతంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ బంగారు రెడ్డి ప్రొద్దుటూరులో రెండవ ఎమ్మెల్యే లా వ్యవహరించారని, వారి అనూనయులు కాకుండా వేరే వారికి టెండర్లు కూడా దక్కనివ్వలేదని గుర్తు చేశారు. అదేవిధంగా గత వైసిపి పాలనలో మున్సిపాలిటీలో అన్నీ ఎక్సెస్ టెండర్లు వచ్చిన విషయం మాజీ ఎమ్మెల్యే రాచమల్లు మరిచారా అని ప్రశ్నించారు. ప్రస్తుతం మున్సిపాలిటీలో అన్నీ లెస్ టెండర్లు వస్తున్నాయని వివరించారు. కావున మాజీ ఎమ్మెల్యే, వారి అనూనయులు ఇకనైనా ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, తమ టిడిపి నాయకులపై నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. లేని పక్షంలో ఆరోపణలు నిరూపించాలన్నారు. తాము వైసిపి వారిపై ఆరోపణలు నిరూపిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు నిజానిజాలు గమనిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చౌడం వెంకట కొండయ్య, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం జిల్లాలో పెద్దపులి

**పశు సంపదను కాపాడుకునేదెలా అని గ్రామస్తుల ఆందోళన**





**శ్రీకాకుళం, నవంబర్ 28 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాలి మండల పరిధిలో పెద్దపులి సంచారం స్థానిక ప్రజలకు భయాందోళన కలిగిస్తుంది. 2021 సంవత్సరంలో మహారాష్ట్ర అడవుల్లో నుంచి దారితప్పి వచ్చిన పెద్దపులి గత సంవత్సరం శ్రీకాకుళం జిల్లా వాసులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన విషయం తెలిసిందే.అనంతరం ఒడిస్సాలోని దండకారణ్యంలోకి ప్రవేశించి తిరిగి మళ్లీ సిక్కోలు జిల్లాకు పెద్దపులి చేరుకుంది. సంతబొమ్మాళి మండలం పెద్ద కేశినాయుడు పేట గ్రామంలో భద్రాచలం శాంతమూర్తికి చెందిన ఆవుపై పెద్ద పులి దాడి చంపేసింది. రైతులు తమ పశు సంపదను పెద్దపులి బారినుంచి కాపాడుకునేందుకు ఆందోళన చెందుతున్నారు.

## ఇరుముడితో శబరికి పయనమైన స్వాములు



**కూకట్‌పల్లి, నవంబర్ 28 (నిఘా న్యూస్):** నలభై ఒక్క రోజుల పాటు కఠిన నియమాలతో అయ్యప్ప దీక్షను పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు మణికంఠుని దర్శనం కోసం శబరి యాత్రకు బయలుదేరారు. కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని అయ్యప్ప స్వామి ఆలయంలో శబరిమల యాత్రకు బయలుదేరే అయ్యప్ప స్వాములు ముందుగా అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు యోగేశ్వర శర్మ గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలాధారణ దీక్ష స్వాములకు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం ఇరుముడి కట్టుకున్న మలాదారుణదీక్ష స్వాములు గురు స్వామి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సన్నిధానం స్వాములు శ్రీధర్ గురుస్వామి, శ్రీకాంత్ గద స్వామి, కన్నె స్వాములు మల్లేష్ స్వామి, అనిల్ కుమార్ స్వామి లు అయ్యప్ప శబరి యాత్రకు బయలుదేరారు. అనంతరం ఇరుముడిని తలపై పెట్టి యాత్రను ప్రారంభించారు. ఇరుముడిని తలపై పెట్టుకున్న స్వాములు స్వామి శరణాలు చేస్తూ ముందుకుసాగారు. కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఇరుముడి కార్యక్రమానికి హాజరై అయ్యప్ప స్వామి కృపకు పాత్రులయ్యారు. అనంతరం వీరికి భక్తులు, మహిళలు, బంధువులు మంగళహారతులతో ఘనంగా సాగనంపారు.

## కాలి బూడిదైన పత్తి

**నారాయణపేట, నవంబర్ 28 (నిఘా న్యూస్):** నారాయణపేట మండల కేంద్రంలోని లింగంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ధనువాడ సమీపంలో పత్తి మిల్లులో ఆకస్మికంగా పత్తి కుప్పలో మంటలు చెలరేగి వందలాది క్వింటాళ్ల పత్తి కాలి బూడిది అయినది. పత్తి మిల్లులో పనిచేసే కూలీలు కొంతగా ఆర్పినా ఫలితం లేకపోయింది. నారాయణపేట అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చి అగ్నిమాపక వాహనం వచ్చి కొంత పత్తిని రక్షించింది.



# కడపపై కక్ష్య గట్టిన చంద్రబాబు

- **కడప ఉక్కుకు ఒక్క రూపాయి అయినా కేటాయించలేదు**
- **వెలిగొండ, వామి కొండ, సర్వరాయసాగర్ ప్రాజెక్టులకు విడుదల చేయాలి**
- **బిజెపి హిందుత్వానికి ప్రత్యామ్నాయం లౌకికవాదం సామ్యవాదం**
- **ఇజ్రాయిల్ జియోనిజం, బిజెపి హిందుత్వ ఆలోచన ఒకటే**
- **సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్**




**కడప, నవంబర్ 28 (నిఘా న్యూస్):** పోరుమామిళ్ల పట్టణం అంబేద్కర్ భవనం నందు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), సిపిఎం పోరుమామిళ్ల మండల కమిటీ 2వ మహాసభ కామ్రేడ్స్ గౌసియా బేగం, సుందరయ్య అధ్యక్షతన ప్రారంభమైంది. ఈ మహాసభలను సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ ప్రారంభించి మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి మైనార్టీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్ లపై ఆధారపడి పనిచేస్తుందని గుర్తు చేశారు. బిజెపి హిందుత్వంకు ప్రత్యామ్నయం లౌకికవాదం, సామ్యవాదమే అని వారు తెలిపారు. ఇజ్రాయిల్ జియోనిజం, బిజెపి హిందుత్వ ఆలోచన ఒకటేనన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి 235 ఎమ్మెల్యే సీట్లతో సంపూర్ణ మెజార్టీ టిడిపికి ప్రజలు ఇచ్చినా, జనసేన, బిజెపి లతో కలిపి ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం వందరోజుల పరిపాలన పూర్తయినప్పటికీ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా ఉచితంగా గ్రాంట్ రూపంలో ఇవ్వలేదన్నారు. అప్పులు ఇప్పిస్తాం, వడ్డీలు కట్టుకోమని చెప్తున్నారని, ఇది రాష్ట్ర విభజన చట్టం, పార్లమెంట్ ఆమోదం, రాష్ట్రపతి ఆమోదించిన చట్టాలకు , ఇచ్చిన రాతపూర్వకమైన హక్కులను కాలరాయటమేనన్నారు. అయినప్పటికీ టిడిపి, జనసేన బిజెపిని నిందించడం గాని, విమర్శించడం గాని లేదన్నారు. కడప నియోజకవర్గంలోని పోరుమామిళ్ల ప్రాంతం కాశీనాయన, కలసపాడు మండలాలకు సాగునీరు అందించే వెలుగొండ రిజర్వాయర్ పూర్తిగా నిర్మించడానికి 800 కోట్ల రూపాయలు అవసరం ఉందని, వామి కొండ, సర్వరాయ సాగర్ బిగించడం పూర్తి నిర్మాణానికి, పంటకాలాలకు అభివృద్ధికి నిధులు వేయి కోట్ల అవసరం ఉందన్నారు. 2024-25 రాష్ట్ర బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఎద్దేవా చేశారు. కడప జిల్లాలోని 36 మండలాలలో, ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించకుండా జిల్లా రైతాంగాన్ని నష్టపరిచారు. కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడారుకు గతంలో వచ్చిన ఎం.ఎస్.సీ.ఎం. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను అమరావతికి తరలించకపోయారు. పులివెందుల మెడికల్ కాలేజీకి శాంక్షన్ అయినా 50 ఎం.బి.బి.ఎస్. సీట్లను రద్దు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కింది అన్నారు. కడప ఉక్కు ఫ్యాక్టరీకి గతంలో చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారని, తన ప్రభుత్వం రాగానే నిర్మిస్తానని ఎన్నికల ముందు నమ్మబలికారని, ఈ బడ్జెట్లో కడప ఉక్కుకు ఒక్క రూపాయి కూడా ఒక రూపాయి కూడా కేటాయించలేదని ఎద్దేవా చేశారు. మాజీ సీఎం జగన్ జిల్లా కడప జిల్లా అయినందున కడప జిల్లా పట్ల చంద్రబాబు నాయుడు వివక్షత చూపుతున్నట్లుగా జిల్లా ప్రజలు భావిస్తున్నారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈ బి.మనోహర్, ఏ.రామ్మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com